జూన్ - 2017

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయసూచిక

| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| బర్నబా | కొడవటికంటి | 03 |
| నీ భారము యెహోవా... | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 05 |
| బైబిల్ ప్రాముఖ్యత | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 07 |
| క్రీస్తు వంశావళిలో స్త్రీలు | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| ఏడు సంఘాలు | బ్రదర్ కె. సామ్రాట్ | 11 |
| ఆచార్య ఆరార్కే మూర్తిగారు | సాక్ష్యము | 13 |
| రెండుకాసులు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 15 |
| యాకోబు | మామయ్య కథలు<br>రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 16 |
| స్వస్థపరచు దేవుడు | సాక్ష్యము | 18 |
| లోకంతీరు | ఇమ్మానియేలు రాజేంద్ర | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 23 |

**ప్రధాన సంపాదకులు :**

**రెవ.డా॥ కె. జోసఫ్**

**సర్క్యులేషన్ :**

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. 200/-
పోషక చందా రూ. 1500/-
జీవితచందా రూ. 5000/-

**చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత
పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను
ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా
ఫోన్: 08592-231281
సెల్ : 9704255416

**బ్యాంక్ అకౌంట్ వివరాలు :**

A/c Name: **K. Joseph**
A/c No.: **10957380353**
Bank: SBI Main Branch, Ongole
IFSC Code : SBIN0000890

**INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP**

**EVANGELISM**
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

**RELIEF**
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

'పరిశుద్ధత' మాస పత్రికను ఆదరిస్తున్న మీ అందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సంవత్సరం వేసవి ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయి. భూమి అగ్నిగోళంలా మారినట్లు అనిపిస్తుంది కదా! ప్రతి సంవత్సరం ఎంత తీవ్రత అంతకంతకు పెరుగుతూనే ఉంది. ఈ వేడి తాపము తట్టుకోలేక అనేకమంది ఇళ్ళల్లో నుండి బయటకు రాలేక తన పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఈ ఎండ వేడిమిని తప్పించుకోడానికి మనం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాము. అయితే రాబోవు అగ్ని ప్రళయమును తప్పించుకోడానికి మన దగ్గరున్న మార్గాలు ఏంటి? ఈ భూమి అగ్ని ప్రళయము కోసం సిద్ధం చేసి ఉందని బైబిలు చెపుతుంది. "ఇప్పడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినము వరకు అగ్ని కొరకు నిలువ చేయ బడినవై, అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి" 2పేతురు 3:7. మరి మనం ఈ అగ్ని వలన నాశనము కాకుండా ఉండటానికి మనకున్న మార్గం ఏమిటి? ఈ భూమి మీద కేవలం వేసవి కాలంలో ఉండే ఎండ వేడిమికి తట్టుకోలేని వాళ్ళు నరకంలో అగ్నిగుండంలో అనుభవించబోయే ఆ నరకప్రాయమైన వేడి నుండి ఎలా తప్పించు కుంటారు. అక్కడ అగ్ని ఆరదు పురుగు చావదు. దేవుడు మనకు దయచేసిన మన ఆత్మను నరకము నుండి కాపాడాలంటే ఈ భూమి మీద మనం దేవుని చిత్తాన్ని నెరవేర్చాల్సి ఉంటుంది. ఈ భూమి మీద దేవుడు మనకు ఇచ్చిన పనిని సంపూర్తిగా నెరవేర్చాలి. ఈ దేహము దేవుని వలన మనకు అనుగ్రహించబడింది. కాబట్టి ఈ దేహముతో మనం దేవునిని మహిమపరచాలి. "క్రిందనున్న పాతాళమును తప్పించుకొనవలెనని బుద్ధిమంతుడు పరమునకు పోవు జీవమార్గమున నడుచుకొనును" సామెతలు 15:24.

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరు చున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**

**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# బర్నబా

13

**(అపొస్తలుడు రెండవభాగం)**

**– కొడవటికంటి**

అమ్మా వెళ్ళి వస్తా అన్నప్పుడు కూడా ఆమె కళ్ళలో ఏ భావన కనిపించలేదు. నిర్జీవంగా ఉన్నవి ఆ కళ్ళు. వారి ప్రయాణం కొరకు ఆమె సిద్ధపరచిన భోజన పదార్థములు పనివారు బండిలో పెడుతున్నప్పుడు, పౌలు ఆమెతో మాట్లాడుతున్నప్పుడు కూడా ఆమె ముఖంలో ఏ భావన లేదు. మానసిక వైరాగ్యమే ఆమె ముఖంలో చూచాడు బర్నబా.

దర్బేలో నాలుగు రోజులు ఉన్నారు. షెమయా కూడా వారితోనే ఉన్నాడు. లుస్త్రకి వేరే బండి ఏర్పాటు చేసికొన్న ప్పుడు షెమయా తార్సువైపు తన బండిని మరలించాడు.

లుస్త్ర వచ్చినప్పుడు బర్నబాగారికి ఘనస్వాగతం లభిం చింది. తను ఎంత భయపడుతున్నాడో అంత సంతోష కరంగా కడిచింది. తిరుగు ప్రయాణంలో ప్రతి సంఘము వారు యుద్ధంలో ఘన విజయం సాధించిన సైనికాధికారు లకువలె స్వాగతం పలికారు. ప్రతి పట్టణంలో విశ్రాంతి పొందుతున్నట్లుగా అవిరామకృషి అనంతరము కలిగే విశ్రాంతిలో ఉన్న మాధుర్యం చవిచూచారు. ఒక సంవత్సరం పైగా సాగిన ఈ సువార్త దండయాత్ర ముగింపే అంతియొకయ చేరటంతో ముగిసింది.

నాటి ప్రపంచమంతా జయించిన కదొర్లాయొమెరకు కాని, అలెగ్జాండరు కాని, దావీదు మహారాజు కాని ఎవరును సాటిరాని జయవీరులులా కనిపించారు మనయేసుకు. నీగరనబడిన సుమియోనుకు ఇంతకుముందు అంతియొకయ లోని ప్రవక్తలలో ఆఖరుగా కనిపించిన పౌలు ఇప్పుడు అతీతునిగా కనిపించాడు. దానికి తోడుగా బర్నబా పౌలుకు ఇచ్చిన స్థానము సంఘంలోని ప్రవక్తలందరికి ఎంతో సంతోషం కలిగించింది. అంతియొకయలోని సంఘములు ఒక క్రొత్త నక్షత్రంవలె వెలిగి అందరిని వెలిగించిన మార్పు కనిపించింది. మొదటి విదేశీ సువార్త ప్రకటనలో తాము పడిన ప్రసవ వేదన ఇక్కడి అంతియొకయలో నూతన ఆత్మీయ శిశు జన్మముగా తోచింది. తన జీవితంలో యెరూ షలేము తల్లి సంఘముతో సంప్రదించకుండా తను తీసి కొనిన ఈ క్రొత్త నిర్ణయం దైవచిత్తంగా భావించాడు బర్నబా. తన జీవితం ఈనాడు పౌలు సహచర్యంలో ధన్యమయింది అని భావించాడు.

ప్రతి నిత్యం తన పర్యటనలో అన్యుల రక్షణలో తాము పొందిన అనుభవాలు అన్యులైన సంఘస్తులకు అనేక విధముల ప్రోత్సాహం కలిగించి ప్రభువును హత్తుకొనుటలో తమ జీవితాలను పూర్తిగా ఆయనకు సమర్పించుకొనుటలో తోడ్పడినది. ఈ అనుభవాలు ఈ జీవితానికి చాలు అను కున్నాడు బర్నబా.

నెలకు ఒకరైనా తల్లి సంఘం నుండి అంతియొకయ వచ్చి కొంతకాలం సహవాసంలో ఉండి తిరిగి వెళ్తున్నారు. అంతియొకయ సంఘం యొక్క ముందడుగు యెరూషలేము లోని పెద్దలకు అందరికీ ఆనందకరంగా ఉంది.

ఒకరోజు యూదా మత బోధకులు నలుగురు యెరూష లేము సంఘం నుండి అంతియొకయకు వచ్చారు. వారు పౌలు, బర్నబాలతో కాక అంతియొకయ సంఘస్తుల ఇండ్లను దర్శిస్తూ ఎక్కువకాలం గడపసాగారు. ఆ సాయంకాలం మనయేసు బర్నబా దగ్గరకు వచ్చి కూర్చున్నాడు. ముఖం మాడిపోయినట్లుగా ఉన్నది. బర్నబా అతనివైపు అను మానంగా చూస్తూ.

"ఒంట్లో బాగాలేదా" అన్నాడు ప్రేమగా.

"అదికాదు, యెరూషలేము నుండి వచ్చిన వారు కొంచెం అనుమానాస్పదులు. వారి నడవడి, మాట తీరు నాకసలు సహించటం లేదు" అన్నాడు విచారంగా.

"ఏమిటి సంగతి పూర్తిగా చెప్పు" అన్నాడు బర్నబా.

"వారు, మన సంఘంలో క్రొత్తగా ప్రభువును అంగీ

కరించి బాప్తిస్మం పొందిన వారి ఇళ్ళలో మాట్లాడుతూ, మోషే ధర్మశాస్త్రము నంగీకరించి సున్నతి పొందితేనే కాని రక్షణ పొందలేరని చెప్పుచున్నందున విశ్వాసుల హృదయాలు కలవరం చెందినవి" అన్నాడు.

బర్నబా మనసు చివుక్కుమంది "ఈ సంగతి పౌలుకి తెలుసా?" అన్నాడు.

"నాకు తెలియదు, నేను మీతోనే ఈ సంగతి ముందుగా చెప్పాను" అన్నాడు మనయేసు.

"అయితే పద" అంటూ లేచాడు. ఇద్దరు కలసి పౌలు గది దగ్గరగా వచ్చి లోపలికి చూశారు. పౌలు ఏదో వ్రాసు కుంటున్నారు. ఆయన వ్రాయటం మొదలు పెడితే నాలుగు గంటలైనా కదలడు. అందుకని ఆయనను తొందర పెట్టటం ఇష్టం లేక ఇద్దరూ కలిసి మందిరంలోకి వెళ్ళి ఒక మూల కూర్చుండి ప్రార్థించటం మొదలుపెట్టారు.

ఆ రాత్రి భోజనశాలలో పౌలుని కలుసుకున్నప్పుడు ఈ సంగతి ఆయనతో ప్రస్తావించారు. సంగతి అంతా వినిన తర్వాత పౌలు తీతు కొరకు కబురు చేశాడు. తీతు వచ్చిన తర్వాత...

యెరూషలేము నుండి వచ్చిన బోధకులు ఎవరి ఇంట్లో ఉన్నది విచారించి, వారితో పాటు స్థానిక పెద్దలను కూడా మందిరమునకు పిలుచుకొని రమ్మని పంపాడు. తీతు వెంటనే వెళ్ళి స్థాని సంఘ పెద్దలను, యెరూషలేము నుండి వచ్చిన బోధకులను మందిరములోని సమావేశమునకు పిలిచాడు.

అందరూ సమావేశమైన తర్వాత పౌలు బర్నబావైపు చూచాడు ప్రారంభించమన్నట్లు. బర్నబా లేచి నిలబడి నప్పుడు సభంతా నిశ్శబ్దమైపోయింది.

"యెరూషలేము నుండి వచ్చిన సహోదరులకు స్థానిక సంఘ పెద్దలకు స్వాగతం. నేటికి రెండు సంవత్సరముల నుండి ప్రభువు నామమున జరుగుచున్న ఈ సేవలో ఇంత వరకు ఎటువంటి భేదాభిప్రాయలు తలెత్తలేదు. ఈనాడు ఈ పరిస్థితిలో మనం కూడటము దురదృష్టకరం. అయినను యెరూషలేము నుండి వచ్చిన సహోదరులు నేడు వారి అభిప్రాయములను తెలియజేయగలరు" అని కూర్చున్నాడు.

యెరూషలేము నుండి వచ్చిన వారిలో అందరికంటే పెద్దగడ్డం, ఎక్కువ వయస్సున్న ఆయన లేచి, "సహోదరు లారా, యేసు నామమున దేవుని జనాంగమున చేర్చబడిన ప్రియ సహోదరులు యేసువలె జీవించవలెను. యేసు దేవుని ధర్మశాస్త్రమును నెరవేర్చుటకే గాని దాని కొట్టివేయ రాలేదని చెప్పియున్నాడు. అంతేకాక ఆయన కూడా సున్నతి పొందియున్నందున ఆయనను విశ్వసించి బాప్తిస్మం తీసికొనిన వారును సున్నతి పొందితేనే కాని రక్షింపబడరు" అని ముగించాడు.

తర్వాత బర్నబా, పౌలు కూడా విశ్వసించుట ద్వారానే కాని సున్నతిలో ఏమియు లేదని వాదించారు. ఈ వాద ప్రతివాదనలు దాదాపు రెండుగంటలు జరిగినవి. బర్నబా లేచి నిలుచుండి రేపు ఉదయం మరలా సమావేశం జరుగు తుందని చెప్పి సభను ముగించారు.

మరునాడు ఉదయం ఇంకా సూర్యోదయం కాక పూర్వమే లూకియ పౌలు గదిలోకి వచ్చాడు.

"ఇంత పెందలకడనే వచ్చారే" అన్నాడు. పౌలు.

లూకియ పౌలు మంచము మీద కూర్చుండి "రాత్రి దర్శనంలో మీరు, బర్నబా యెరూషలేము సంఘములో గొప్ప సభలో సున్నతి విషయం తర్కిస్తున్నట్టుగా చూచాను" అన్నాడు.

**(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్‌సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# నీ భారము యెహోవా మీద మోపుము

***"నీ భారము యెహోవా మీద మోపుము ఆయనే నిన్ను ఆదుకొనును" కీర్తనలు 55:22.***

***"ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును" మత్తయి 11:28.***

***"ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి" 1పేతురు 5:7.***

పై వాక్యాలను గమనించినట్లయితే దేవుడు మనిషిని ఎంత ప్రేమిస్తున్నాడో అర్థమవుతుంది. ఏ తల్లిదండ్రులు కూడా తమ బిడ్డలు కష్టపడుతుంటే చూస్తూ ఉండలేరు. వాళ్ళు సంతోషంగా, ఎలాంటి కష్టాలు లేకుండా ఉండాలని కోరుకుంటారు. అలాగే దేవుడు కూడా మనుష్యులు ఎవ్వరూ అష్టకష్టాలు పడకూడదని కోరుకుంటాడు. ఈ లోకంలోని తల్లిదండ్రులు స్వార్థపరులు ఉంటారేమో, ఎందుకంటే తల్లి విడిచినా, తండ్రి విడిచినా నేను నిన్ను విడువను, ఎడ బాయను అని దేవుడు చెప్తున్నాడంటే, ఈ లోకంలోని తల్లిదండ్రులు బిడ్డలను విడిచిపెట్టే వాళ్ళు వుండొచ్చు.

దేవుడు మనిషిని తన స్వరూపముతో, తన పోలిక చొప్పున చేశాడంటేనే దేవుడు మనిషిని ఎంత ప్రేమించాడో అర్థం చేసుకోవచ్చు. సృష్టి మొత్తాన్ని నోటి మాటతో చేసి మనిషిని మాత్రం తన స్వహస్తాలతో చేశాడు. చేతితో స్పృశించాడు. తాకటంలో తన ప్రేమని చూపించాడు. తన నోటిలో నుండి నరుని నాసికారంధ్రములలోకి జీవవాయువును ఊదాడు. దేవుడు మనిషిని ఎంత ప్రేమించాడంటే తను మనిషిని సృజించటానికి ముందే మనిషికి అవసరమైన ప్రతిది మనిషికోసం సృజించాడు. మనిషిని సృజించాక దేవుడు ఇంకేమి సృజించలేదు. స్త్రీని మనిషిలో నుండి తీశాడు గనుక స్త్రీ ప్రత్యేమైన సృష్టికాదు. దేవుడు మనిషిని సృజించాక వారికి స్వేచ్ఛ ఇచ్చాడు. ఆ స్వేచ్ఛకి అర్థమే 'మంచి చెడ్డల తెలివినిచ్చే చెట్టు'. దేవుడు ఆ చెట్టును వేయకపోయినట్లయితే మనిషి జీవితం యాంత్రికమైనదిగా ఉంటుంది. దేవుడు మనిషికి స్వేచ్ఛ యిచ్చింది మనిషి తనను సృష్టించిన సృష్టికర్తను గుర్తించి తనకు తానుగా తన సృష్టికర్తకు కృతజ్ఞతా భావంతో దేవుడు చెప్పిన ఆజ్ఞలను అనుసరించటానికి. కాని మనిషి తన స్వేచ్ఛని దుర్వినియోగం చేస్తూనే ఉన్నాడు. స్వచ్ఛందంగా తన జీవితాన్ని దేవునికి ఇవ్వడానికి ఏ మాత్రం ఇష్టపడటం లేదు. దేవుడు మనిషికి ఇచ్చే ప్రాధాన్యతని మనిషి గుర్తించ కుండా తన పూర్తి జీవితాన్ని తానే నడిపించుకోవాలనే అపోహతో దేవునికి తన జీవితం మీద ఏ మాత్రం అజమాయిషి ఇవ్వడంలేదు. తనకు కావలసినవన్నీ సమకూర్చుకునే పనిలో నిమగ్నమైపోయి, తన జీవితాన్ని భారంగా నడిపించుకుంటు దేవుడు మనిషికి ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నాడు. దేవునికి ఏ మాత్రం విలువ ఇవ్వకుండా, తోటి మనుష్యులకు ఎక్కువ విలువ ఇస్తూ, ఆ మనుష్యుల ద్వారా మెప్పు పొందాలనే తాపత్రయంతో దేవున్ని పట్టించుకోవడం లేదు. ఈ లోకంలో తనకు ఒక స్థాయి సంపాదించుకోడానికి మనిషి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నాడు. ఇతరులు తనను గౌరవించాలని, తనకు ఎంతో విలువ ఇవ్వాలని, ఈ లోకంలో తనకంటూ ఒక గుర్తింపు రావాలని పడరాని పాట్లు పడుతూ దేవుని ప్రేమకు దూరమవుతున్నాడు. దేవుని కంటే మనుష్య లకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వలన దేవుడు తనకు ఇచ్చిన ప్రాధాన్యతను తనకు తానుగా తగ్గించుకుంటున్నాడు. ఇతరుల కంటే తాను ఏ మాత్రం తక్కువగా ఉండకూడదు అన్న భావంతో తగ్గింపు గుణమును తృణీకరించి దేవునికి దూరమవుతున్నాడు. దేవుడు మనల్ని ప్రేమిస్తున్నాడు కాబట్టి మనం కష్టపడుతూ భారంగా జీవిస్తుంటే దేవుడు చాలా బాధపడతాడు. అందుకే మన భారమంతా దేవుని మీద మోపితే, ఆయన మనల్ని ఆదుకొని సరైన త్రోవలో మనల్ని నడిపిస్తాడు.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

విద్యను అమ్ముతున్న కాలంలో విద్యాదానం చేస్తున్న

# I.E.R.F. మిషన్ విద్యా సంస్థలు

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

కృపాదానంగారి వీధి, క్లౌపేట, 6వ లైను, ఒంగోలు

బీద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు గొప్ప సదవకాశం. త్వరపడండి I.E.R.F. సంస్థ గత 40 సంవత్సరాలుగా పేద బడుగువర్గాల అభ్యున్నతి కొరకు విద్యారంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి రెసిడెన్షియల్ స్కూల్‌తో సమానంగా విద్యను అందిస్తుంది. గత ఏడాది మా U.C.L.I. స్కూల్‌నందు 10వ తరగతిలో 95% ఉత్తీర్ణత. అంతమాత్రమే కాక ఈ సంస్థలో చదివిన వారికి దైవానుగ్రహం కూడా మెండుగా లభిస్తుందని చెప్పటానికి ఋజువు ఈ సంస్థలో చదివిన వారు అనేకులు విదేశాలలో (అమెరికాలో) ఉద్యోగం చేస్తూ ఉండటం గమనార్హం. ఈ విధంగా పేద బడుగు వర్గాల అభ్యున్నతిని సాధిస్తున్న I.E.R.F. సంస్థ గత 4 సంవత్సరాలుగా 1,2,3 తరగతులకు ఉచితముగా కాన్వెంట్ స్థాయిలో ఇంగ్లీషు బోధన మొదలుపెట్టింది. పై క్లాసుల వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇంగ్లీషు బోధన కలదు. టీచర్స్ ఇంగ్లీషు మాతృభాష అయిన ఇంగ్లండు దేశపు వారు కావటం ఇంకొక ప్రత్యేకత. మా స్కూలునందు ఎలిమెంటరీ పిల్లలు సైతం ఇంగ్లీషు మాట్లాడము గమనార్హం.


## మా స్కూలు ప్రత్యేకతలు

★ అన్ని తరగతుల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.
★ 1,2,3 తరగతులకు ఇంగ్లండ్ దేశపు యువతులచే ఉచిత ఇంగ్లీషు బోధన.
★ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం మరియు ఒక జత యూనిఫాం ఉచితంగా ఇవ్వబడును.
★ విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం కలదు.
★ కులమత సంబంధం లేదు ఎవరైనా బీదవారుగా ఉన్నవారు మా హాస్టల్‌లో చేరవచ్చును.
★ 1,2,3 తరగతులకు A/c Class Room సౌకర్యం కలదు.
★ ఎలిమెంటరీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం మరియు ఫ్యామిలీ సపోర్టు కలదు.
★ స్కూల్లో చదువుతున్న పిల్లల తలిదండ్రులకు కష్టకాలంలో వైద్య, ఆర్థిక సహాయము కొరకు కృషి చేయబడును.
★ బాలికలకు ఉచితంగా G.N.M. నర్సింగ్, INTER శిక్షణ ఇప్పించబడును.
★ B.Sc. నర్సింగ్ వారికి స్వల్ప ఫీజులతో శిక్షణ.
★ 1 నుండి 10 వరకు అడ్మిషన్లు మే 6 నుండి మొదలగును. సీట్లు పరిమితం విచ్చేయండి.

మీ పిల్లల చక్కని భవిష్యత్ కొరకు, ఉన్నత విద్యాబుద్ధుల కొరకు, చక్కని క్రమ శిక్షణ కొరకు ఐ.ఈ.ఆర్.ఎఫ్. సంస్థలో చేర్పించండి.

సీట్లు పరిమితం కనుక ముందుగా సీటు రిజర్వ్ చేసుకొనవలెను.

ఇట్లు
రెవ.డా॥ జోసఫ్ కొడవటికంటి, కరస్పాండెంట్
సెల్ : 9676340371, 9704255416



11

# బైబిలు ప్రాముఖ్యత

**(Importance of the Bible)**

**సేకరణ: రెవ.డా॥ కె.జోసఫ్**

అలాగే ఒకసారి యేసుక్రీస్తువారు తనను నమ్మిన యూదులలో తాము శిష్యులుగా ఉండగోరిన యెడల వాక్యమందు స్థిరమై యుండవలెనని చెప్పడం గమనార్హం (యోహాను 8:31). మోషే చనిపోయిన తర్వాత, నాయకత్వమునకు వచ్చిన యెహోషువతో యెహోవా దేవుడు – 'ఈ ధర్మశాస్త్రగ్రంథమును నీవు బోధింపక తప్పి పోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నిటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దానిని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్లజేసికొని చక్కగా ప్రవర్తిం చెదవు' (యెహోషువ 1:8) అని సెలవిచ్చిన ఈ ప్రతి మాటలో ఆజ్ఞలు, వాగ్ధానాలు కనిపిస్తున్నాయి.

"మీరు విను మాత్రమై యుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొన కుండ, వాక్య ప్రకారము ప్రవర్తించువారునై యుండుడి... విని మరచువాడు కాక క్రియను చేయువాడై యుండి తన క్రియతో ధన్యుడగును" (యాకోబు 1:22-25). పౌలుగారు కొలస్సీయులకు 'క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి' (కొలస్సీ 3:16బి) అని వ్రాస్తాడు.

యేసుక్రీస్తు వారి పరిచర్య దినాలలో ఒక స్త్రీ ఆయనను చూచి 'నిన్ను మోసిన గర్భమును నీవు కుడిచిన స్తనములును ధన్యములైనవని కేకలు వేసి చెప్పగా ఆయన అవును గాని మరి దేవుని వాక్యము విని దాని గైకొనువారు మరి ధన్యులు" అని చెప్పెను (లూకా 11:27,28).

ఇలా చెప్పుకుంటుపోతే ఈ వాక్యము యొక్క బలమైన శక్తి, గుణగణాలు కష్టసమయాలలో మనకిచ్చు ఆదరణ కనిపిస్తుంది.

1. యెహోవా వాక్కు చేత ఆకాశములు కలిగెను. ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వసమూహము కలిగెను. కీర్తన 33:6.

2. ఆయన తన వాక్కును పంపి వారిని బాగుచేసెను. ఆయన వారు పడిన గుంటలలో నుండి వారిని విడిపించెను. కీర్తన 107:20.

3. వాటి వలన (యెహోవా న్యాయవిధులు) నీ సేవకుడు హెచ్చరికనొందును. వాటిని గైకొనుట వలన గొప్పలాభము కలుగును. కీర్తన 19:11.

4. నా ప్రాణము మంటిని హత్తుకొనుచున్నది. నీ వాక్యము చేత నన్ను బ్రదికింపుము. కీర్తన 119:25.

5. యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యథార్థమైనది. అది ప్రాణమును తెప్పరిల్లచేయును. కీర్తన 19:7.

6. యెహోవా న్యాయవిధులు సత్యమైనవి, అవి కేవలము న్యాయమైనవి. కీర్తన 19:9.

7. అయితే ప్రభువు వాక్యము ఎల్లప్పుడు నిలుచును. 1పేతురు 1:25.

8. నీ మాట మిక్కిలి స్వచ్ఛమైనది అది నీ సేవకునికి ప్రియమైనది. కీర్తన 19:140.

9. నీ ఉపదేశము వలన నాకు వివేకము కలిగెను. తప్పు మార్గములన్నియు నాకసహ్యములాయెను. కీర్తన 119:104.

10. నీ ధర్మశాస్త్రమును ప్రేమించు వారికి ఎంతో నెమ్మది కలదు. వారు తూలి తొట్రిల్లుటకు కారణమేమియు లేదు. కీర్తన 119:165.

11. యౌవనులు దేనిచేత తమ నడతను శుద్ధిపరచు కొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనేగదా? కీర్తన 119:9.

12. దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి,

ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచూ, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది. హెబ్రీయులకు 4:12.

13. దైవజనుడు సన్నద్ధుడై ప్రతిసత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజన కరమైయున్నది.

14. వేలకొలది బంగారు నాణెముల కంటె నీవిచ్చిన ధర్మ శాస్త్రము నాకు మేలు. కీర్తన 119:72.

15. నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునైయున్నది. కీర్తన 119:105.

16. అది (వాక్యము) నా హృదయములో అగ్నివలె మండుచు నా యెముకలలోనే మూయబడి యున్నట్లున్నది. యిర్మీయా 20:9.

17. నా మాట అగ్నివంటిది కాదా? బండను బద్దలు చేయు సుత్తెవంటిది కాదా! యిర్మీయా 23:29.

18. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మఖడ్గమును ధరించుకొనుడి.

## ముగించే ముందు మూడు మాటలు చెప్పుకుందాం.

"పరిశుద్ధ ప్రవక్తల చేత పూర్వమందు పలుకబడిన మాటలను ప్రభువైన రక్షకుడు మీ అపొస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకము చేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను" 2 పేతురు 3:2.

"ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా – ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగ జేయును. ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను పరిశుద్ధ పట్టణములోను వానికి పాలులేకుండ చేయును" ప్రకటన 22:18,19.

ప్రియ పాఠకులారా! బైబిలు యొక్క ప్రాముఖ్యతను గుర్తెరిగి, మన జీవితాలకు మార్గదర్శియైన బైబిలును క్రమము తప్పకుండా ప్రతిరోజూ చదవాలి. అంత్యదినము లలో ఉన్నాము "సమయము సమీపించినది గనుక ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయ బడిన సంగతులను గైకొనువారును ధన్యులు" (ప్రకటన 1:3) అని వ్రాయబడిన ప్రకారము ఆయన మేఘారూఢుడై మధ్యాకాశమునకు దిగివచ్చినపుడు ఎత్తబడిన వారిలో మనము ఉందుము గాక! ఆమేన్.

**10వ పేజీ తరువాయి....**

లేకపోతే అది శాపంగానే ఉండిపోతుంది. ప్రతి స్త్రీ ఇది మర్చిపోకూడదు. స్త్రీ పిల్లలను కంటేనే తల్లికాదు. మాతృత్వం అనేది ప్రతి స్త్రీకి జన్మహక్కు. ఇంట్లో తల్లిలేనపుడు చిన్న బాలిక ఉన్నాకూడా ఇల్లంతా చక్కబెట్టగలుగుతుంది, వండుతుంది, వడ్డిస్తుంది. ఇంట్లో చంటి పిల్లలుంటే కూడా తినిపించి, ఆడించి, లాలించి జోకొడుతుంది, స్త్రీకి సహజమైనది తల్లి గుణం. అది దేవుడిచ్చిన వరం.

మదర్ తెరిస్సా బిడ్డలను కనిన తల్లికాదు. అయినా ఆమె లక్షలమంది బిడ్డలను చేరదీసి, సేదదీర్చి, ఆదరించి, ఆదుకొంది. అందుకే ప్రతి స్త్రీ తన బిడ్డలను మాత్రమేగాక ఇరుగుపొరుగు వారిని కూడా సరియైన మార్గంలో నడిపించే బాధ్యతవహించి నడిపించి ప్రార్థించాలి. అప్పుడే సంఘంలోనూ, సమాజంలోనూ, దేశంలోనూ, ప్రపంచములోను శాంతి, సమాధానాలు నెలకొని వుంటాయి. ఈనాటి బాలలే కదా రేపటి పౌరులు! ఈనాటి చిన్నలే రేపటి సంఘపెద్దలు! వారిని సంఘ సేవకులుగా, సంఘకాపరులుగా, సంఘనాయకులుగా తీర్చిదిద్ది మన సంఘాన్ని మనమే చక్కబెట్టుకోవడం చాల ముఖ్యమైన అవసరం.

వాక్యంలో చాలామంది స్త్రీలను గూర్చి వ్రాయ బడింది. కొందరు తమబిడ్డలద్వారా దేవుని మహిమపరచారు, కొందరు దేవుని దుఃఖపరిచారు. అందుకే వాక్యంలోని వనితల గూర్చి పఠించి, ధ్యానించి మన జీవితాలను చక్కదిద్దుకొని శాపాలను వరాలుగా మార్చుకోవడం అవసరమైయుంది. ప్రతి స్త్రీ తనశాపాన్ని వరంగా మర్చుకొని తన బిడ్డలను చక్కదిద్దు కొనగలిగిన నాడు మన సంఘాలు సజీవంగా, బలిష్టంగా ఉండి అనేకులను దేవునియొద్దకు నడిపించే సంఘాలుగా ఉండగలవు. పరిశుద్ధాత్మ దేవుడు మనలనందరిని సరియైన మార్గంలో నడిపించును గాక!

# క్రీస్తు వంశావళిలో స్త్రీలు



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

క్రొత్త నిబంధనలో మత్తయి సువార్త మొదటి అధ్యాయంలో యేసుక్రీస్తు వంశావళి ఉంది. అక్కడ, "అబ్రాహాము ఇస్సాకును కనెను, ఇస్సాకు యాకోబును కనెను..." అంటూ వ్రాయడం జరిగింది. పురుషులే కన్నారా? దేవుడిచ్చిన శాపాన్ని భరిస్తూ వేదనతో కష్టపడి పిల్లలను కనిన భార్యల పేర్లు ప్రస్తావించలేదే!

అయినా ఆ వంశానుక్రమంలో ఐదుగురు స్త్రీల పేర్లు ఉండడం విచిత్రంగా కనబడుతుంది. వారు తామారు, రాహాబు, రూతు, బత్షెబ, మరియ. వీరి చరిత్రలు చూస్తే బొత్తిగా ఎన్నదగినవి కావు. పైగా నీచమైనవి. అసలు స్త్రీలే తక్కువవారుగా ఎంచబడినపుడు ఈ నీచ ప్రవర్తన కలిగిన స్త్రీలు వంశావళిలోనికి ఎలావచ్చారు? అదికూడా పరిశుద్ధుడైన రక్షకుని వంశావళిలోకి ఎలా వచ్చారు?

**తామారు** – భర్త చనిపోయిన తరువాత మామ ద్వారా బిడ్డలను కనిన స్త్రీ. ఆది.38 అధ్యాయము. **రాహాబు** – ఒక వేశ్యా జీవితం జీవించిన స్త్రీ. యెహోషువ 2 అధ్యాయము. **రూతు** – విగ్రహారాధికులై శాపగ్రస్తుడైన మోయాబీయుల కుమార్తె. రూతు 10 అధ్యాయము. **బెత్షెబ** – భర్త బ్రతికి ఉండగానే దావీదుతో గడిపిన స్త్రీ. 2సమూయేలు 11 అధ్యాయము. **మరియ** – అతి పవిత్రురాలే కాని పేదరాలు, లెక్కించదగిన స్త్రీ కాదు.

పవిత్రమైన స్త్రీకే విలువలేని పరిస్థితుల్లో సత్ప్రవర్తన కూడాలేని ఈ స్త్రీలకు పరిశుద్ధుడు, పవిత్రుడు, పాపుల రక్షకుడు ప్రభువైన యేసుక్రీస్తు వంశావళిలో ఎలా చోటు దొరికింది? అసలు వారి వంశంలో పరిశుద్ధుడైన ప్రభువు ఎలా జన్మించాడు?

విచిత్రంగానూ, వింతగానూ ఉండడం సహజమే! సర్వ శక్తుడైన దేవుడు ఈ లోకానికి రక్షకునిగా రావాలంటే ఏ విధంగానైనా రావచ్చు. కాని ఒక స్త్రీని రక్షకుని రాక కొరకు ఉపయోగించుకోవడం ఆశ్చర్యంగా ఉంది. అదీ ఒక పేదరాలైన అనామిక. దేవుడు దయాదాక్షిణ్యములు గలవాడు, దీర్ఘ శాంతుడు, కృపాసమృద్ధి గలవాడు, దీనులను దరిద్రులను పైకి లేవనెత్తువాడు. విరిగి నలిగిన వారి ప్రాణమును ఉజ్జీవింపచేయ గలవాడు. వినయ మనస్సుగలవారి యొద్దను దీనమనస్సు గలవారి యొద్దను నివసించువాడు. పాపులను రక్షించుటకే ఆయన ఈ లోకానికి వచ్చాడు. 1తిమోతి 1:15. నశించిన దానిని వెదకి రక్షించుటకే ఆయన వచ్చాడు. లూకా 19:10. పాపులనే పిలువ వచ్చితినిగాని నీతిమంతులను పిలువరాలేదని ఆయనే చెప్పాడు. దీనులకు దరిద్రులకు దయాదాక్షిణ్యములు, కరుణావాత్సల్యతలు చూపగలిగిన దేవుడు దీనస్థితిలోనున్న స్త్రీలను పాప పంకిలంలోకి జారిపడిన స్త్రీలను కనికరించాడు. లోకరక్షకునిగా ఉద్భవించడానికి ఒక స్త్రీని, దీనస్థితిలోనున్న ఒక పేదరాలిని సాధనంగా వాడుకొన్నాడు.

స్త్రీకి శాపం 'వేదనతో పిల్లలను కనడమే!' కాని దానిని గొప్పవరంగా మార్చాడు దేవుడు. అది ఒక ధన్యతగా స్త్రీకి అనుగ్రహించాడు. స్త్రీ తల్లికావడం ఒక గొప్ప ధన్యత! మరియ కనిన కుమారుడు లోకరక్షకుడు – ఎంతోమందిని ఆదరించి, ఆకలితీర్చి, ఆరోగ్యమిచ్చి, ఓదార్చి, ప్రాణంపోసి, కనికరించిన కరుణా వాత్సల్యతలు గలవాడు. దేవుడు స్త్రీలకు ఇచ్చిన శాపాన్ని వరంగా మార్చుకోవాలంటే స్త్రీ తన బిడ్డలను భయభక్తులతో పెంచడానికి శ్రద్ధ వహించడం ఎంతో ప్రాముఖ్య మైనది. "నీవు లేచి రేయి మొదటిజామున మొఱ్ఱపెట్టుము. నీళ్ళు కుమ్మరించినట్లు ప్రభువు సన్నిధిని నీ హృదయమును కుమ్మరించుము. నీ పసిపిల్లల ప్రాణము కొరకు నీ చేతులను ఆయన తట్టు ఎత్తుము" విలాప. 2:19

బిడ్డలను భయభక్తులలో పెంచగలిగినపుడు స్త్రీ శాపం వరంగా మారుతుంది. పిల్లలు దుర్మార్గులైతే అది తల్లికి శాపమే కదా! యేసుక్రీస్తు ప్రభువు ఈ లోకానికి రక్షకునిగా జన్మిస్తూనే ఆయన మొదటచేసిన గొప్పకార్యం స్త్రీ శాపాన్ని, వరంగా మార్చడమే! అధమస్థితిలో, ఎన్నికలేని స్థితిలో, విలువలేని

స్థితిలోనున్న స్త్రీకి లోకరక్షకుని లోకానికందించ గలిగిన స్థానాన్ని అందించడమే! స్త్రీ యెడల దేవుడు చూపిన ప్రత్యేక కృప 'ఇంత' అని వర్ణించడం ఎవరికి సాధ్యం?

అందుకే ఎలీసబెతు వద్దకు వెళ్ళిన మరియ ఆత్మ సంపూర్ణురాలై పాడిన పాటలో "ఆయన తన దాసురాలి దీనస్థితిని కటాక్షించెను (లూకా 1:48). సింహాసనముల నుండి బలవంతులను పడద్రోసి దీనులనెక్కించెను", అని పాడింది. (52వ). ఆయన అంత కరుణా కటాక్షములు కలిగిన దేవుడు గనుకే వ్యభిచారమందు పట్టబడిన స్త్రీ, పాపాత్మురాలైన స్త్రీ, సమరయ స్త్రీ, మగ్దలేనే మరియలాంటి అధమస్థితిలోనున్న స్త్రీలు రక్షింపబడ్డారు.

ప్రపంచంలో స్త్రీ స్థానం ఏదైనా కావచ్చు. ఆమె అబల అయినా సమానహక్కులు లేకపోయినా, స్వాతంత్ర్యం లేక పోయినా పర్వాలేదు. ఎందుకంటే యేసుక్రీస్తు ప్రభువు దృష్టిలో మహోన్నత స్థానాన్ని పొందగలిగింది. అందుకే ఆ కాలంలో స్త్రీలు యేసుప్రభువుకు ప్రత్యేక పరిచర్య చేసినట్టు చాల సందర్భాల్లో గమనించగలము. ఆయన దేవుని రాజ్య సువార్తను తెలుపుచు, ప్రకటించుచు ప్రతి పట్టణములోను ప్రతి గ్రామము లోను సంచారము చేయుచు రాజ్యసువార్తను ప్రకటించు చుండగా చాలామంది స్త్రీలు ఆయనతో కూడా ఉండి, తమకు కలిగిన ఆస్థితో కూడా ఆయనకు ఉపచారము చేసినట్టు వ్రాయబడి ఉంది. (లూకా 8:1-3)

యేసు బేతనియలో కుష్టురోగియైన సీమోను ఇంట ఉన్నపుడు ఒక స్త్రీ మిక్కిలి విలువగల అత్తరు బుడ్డి తీసుకుని ఆయన యొద్దకు వచ్చి దానిని ఆయన తలమీద పోసింది. ఇస్కరియోతు యూదా సణుగుకొనినపుడు "ఈమె జోలికి పోకుడి. ఈమె నా విషయమై ఒక మంచి కార్యము చేసెను" అని ప్రభువు చెప్పాడు. ప్రభువు మీద ఆమెకుండే ప్రత్యేక ఆరాధనా భావము ఆ మంచికార్యం చేయడానికి ఆమెను పురికొల్పింది.

యోహాను సువార్త 4వ అధ్యాయంలో తన పతనమైన జీవితాన్ని సరిచేసి, రక్షించిన ప్రభువుకొరకు తన దాహం మరచి, నీళ్ళకోసం తెచ్చిన కుండను కూడా విడిచిపెట్టి ఊరి లోనికి పరుగెత్తి అనేకులకు సువార్తనందించి అనేకులను ప్రభువుయొద్దకు నడిపించిన సమరయ స్త్రీ కృతజ్ఞత, ప్రభువు యెడల తనకున్న ఆరాధన గొప్పది.

యేసు బేతనియ గ్రామమునకు వచ్చినపుడెల్లా ఆతిధ్యము నందించి ఆయనను ఆరాధించిన మార్త, ప్రభువు పాదముల యొద్ద కూర్చుండి ఉత్తమమైన మార్గాన్ని యెంచుకొని ప్రభువు ప్రశంసలందుకొన్న మరియ (లూకా 10:38-42) మన మెరుగని వారు కారు.

యేసుప్రభువును సిలువకు అప్పగించినపుడు ఆయనను గూర్చి రొమ్ము కొట్టుకొనుచూ దుఃఖించుచున్న చాలామంది స్త్రీలు ఆయనను వెంబడించినట్టు లూకా 23:27లో చూడ వచ్చు. అప్పుడే ఆయన "యెరూషలేము కుమార్తెలారా! నా నిమిత్తము ఏడ్వకుడి, మీ నిమిత్తము మీ పిల్లల నిమిత్తము ఏడ్వుడి" అని చెప్పాడు. ఆ స్త్రీలు ఆయనను వెంబడించడమే కాదు, దూరము నుండి దుఃఖముతో ఆయనను చూస్తూనే ఉన్నారు. (మత్తయి 27:55). అంతేకాదు, ఆయనను ఏలాగు సమాధి చేసారో ఆయన దేహము ఏలాగు వుంచబడెనో, ఎక్కడ వుంచారో కూడా చూచిన తరువాతే వెళ్ళారు. (మార్కు 15:47, లూకా 23:56)


ఆదివారమున ఇంకా చీకటిగా ఉన్నపుడు స్త్రీలు తాము సిద్ధపరచిన సుగంధద్రవ్యములు తీసుకొని సమాధి యొద్దకు రావడం, ఆయన దేహము వారికి కనబడనందున వర్ణింప నలవి కాని వారి దుఃఖంచూస్తే వారి భక్తి, ఆరాధనభావం కనబడుతూ వుంది. మగ్దలేనే మరియ అయితే సమాధి దగ్గరే దుఃఖపడుతూ కూర్చుండిపోయింది. యేసుప్రభువు కనబడగానే "రబ్బూనీ" అంటూ పిలిచిన పిలుపు ఆమె ఎంత ఆరాటంగా, ఆరాధనగా ఆయన పాదాల దగ్గర వాలిపోయిందో మనకు అర్థం అవుతుంది. "నేను ప్రభువును చూచితిని" సంతోషంతో గొంతెత్తి పలికిన పలుకు భూదిగంతముల వరకు వ్యాపించి ఉండవచ్చునేమో!

మొదటిగా ప్రభువు పునరుత్థానుడై తిరిగి లేచిన 'సువార్త' చెప్పిన ఘనత స్త్రీకి దక్కడం ఎంత ధన్యకరం! లోకానికి రక్షకునందించిందీ స్త్రీయే! మొదటిగా సువార్తనందించిందీ స్త్రీయే!! యేసుక్రీస్తు విలువలేని స్థితిలోనున్న స్త్రీకి మహోన్నత స్థితినందించి వారి ఆరాధనాభావాన్ని అందుకొన్నాడు.

లోకరక్షకునిగా స్త్రీ గర్భాన ఉదయించి వేదనతో పిల్లలను కందువు అనే శాపాన్ని వరంగా మార్చిన గొప్ప ప్రభువు. మహిమ, ఘనత, ప్రభావములు, ప్రభువునకే చెల్లును గాక!

అయితే స్త్రీలు పిల్లలను కని, వారిని దేవునియందు భయభక్తులలో పెంచగలిగినపుడే అది వరం అవుతుంది.

**...మిగతా 8వ పేజిలో**



బ్రదర్ కె.సామ్రాట్

# ఏడు సంఘాలు

## ఫిలదెల్ఫియ సంఘము

**(విశ్వాస సంఘము. ప్రకటన 3:7-13)**

ఫిలదెల్ఫియ అనగా సహోదర ప్రేమ అని అర్థం. సంఘ కాలం క్రీ.శ. 1750-1900 వరకు ఈ గ్రామం లిడియా ప్రదేశంలో ఉన్న సార్డీస్ పట్టణానికి ఆగ్నేయంగా 28 మైళ్ళ దూరంలో ఉంది. ఇక్కడ మంచి ద్రాక్షారసం దొరుకుతాదని ప్రతీతి. ద్రాక్ష తోటలు విస్తారం. కొండల మీద నిర్మించ బడిన నగరం. క్రీ.పూ. 158-139 సం॥ల కాలంలో పెర్గము పట్టణానికి రాజైన అటలస్ 2వ ఫిలదెల్ఫస్‌చే స్థాపించబడి నందున, అతని పేరునుబట్టి ఈ పేరు వచ్చింది. కాలక్రమేణా క్రైస్తవ మత ముఖ్యస్థానంగా పేరు గాంచింది. సువార్త కొరకు తీయబడిన తలుపుగా పేరు గాంచింది. ప్రస్తుతం దీని పేరు "ఆల్ ఆషర్" చాలాసార్లు భూకంపాలచే పడిపోగా తిరిగి నిర్మించారు. ప్రారంభంలో క్రైస్తవుల సంఖ్య చాలా తక్కువ. యిప్పటికీ ఇలాగే ఉన్నది. ఈ మధ్యకాలంలో కొంత మెరుగైనట్లు వినికిడి.

ఫిలదెల్ఫియాలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము - దావీదు తాళపు చెవి కలిగి ఎవడును వేయలేకుండా తీయువాడును, ఎవడును తీయలేకుండా వేయువాడునైన సత్యస్వరూపియగు పరిశుద్ధుడు చెప్పు సంగతులేవనగా (7వ). దావీదు తాళపు చెవిగలవాడు, యేసుక్రీస్తు దేవుని కుమారుడని పిలువబడుతున్నట్టుగా, దావీదు వంశీయుడు కూడా. అంతేకాదు, దావీదు చిగురు కూడా (5:5). "ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడన బడును. ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సంహాసనమును ఆయనకిచ్చును" (లూకా 1:32). కావున ఆయన ఇశ్రాయేలు సింహాసనాన్ని అధిష్టించటానికి జన్మించాడు. హిజ్కియా రాజు క్రింద ఎల్యాకీము మంత్రిగా ఉన్నాడు (యెషయా 22:21-22). ఇక్కడ ఎల్యాకీము రానైయున్న మెస్సియాకు ముంగుర్తు. దావీదు ఇంటి తాళపు అధికార భారం ఎల్యాకీము భుజం మీద ఉంచబడింది. అక్కడ కూడా యివే మాటలు ప్రవచింపబడ్డాయి. "అతనికి నీ చొక్కాయిని తొడిగించి, నీ నడికట్టు చేత అతని బలపరచి నీ అధికారమును అతనికిచ్చెను. దావీదు ఇంటి తాళపు అధికార భారమును. అతని భుజము మీద ఉంచెదను. అతడు తీయగా ఎవడును మూయజాలడు. అతడు మూయగా ఎవడును తీయజాలడు". "మరణము యొక్కయు పాతాళము యొక్కయు తాళపు చెవులు అతని స్వాధీనములో నున్నవి" (ప్రకటన 1:18). ఆయన సర్వాధికారి, సార్వభౌముడు. ఆయనే తలుపు మూసేవాడు, తీసేవాడు. ఆయన స్థిరుడు బలముగలవాడని ఈ తాళపు చెవులు బోధిస్తున్నాయి. విశ్వాసులకు యింకా సేవా ద్వారం తెరచే యుంచాడు. ఎవరూ దాన్ని మూయలేరు. ఓ సంఘమా, నీవు బలాన్ని పొంది స్థిరునిగా ఉన్నావా? అంతేకాక సత్యస్వరూపి, పరిశుద్ధునిగా తన్నుతాను బయలు పరుచుకున్నాడు. ప్రభువు తన వ్యక్తిత్వంలో సంపూర్ణంగా పరిశుద్ధుడు, సత్యస్వరూపి. చరిత్ర ఆరంభం నుండి ఈ రెండు లక్షణాలతోనే ప్రభువు తన్ను వెల్లడిపరచుకున్నాడు. పాత నిబంధనలో పదేపదే దేవుని పరిశుద్ధత ప్రస్తావించ బడింది. దీంతోపాటు ఆయన చేసిన విమోచన కార్యము మూలంగా ఆయన ప్రజలందరికీ పరిశుద్ధత కలిగింది. ఆయన సత్యము కూడాను. ఆయనే వాక్కు, సత్యము "నీ వాక్య సారాంశం సత్యము" (కీర్తన 119:160). ఒకప్పుడాయన నమ్మిన

యూదులతో మాట్లాడుతూ "నా వాక్య మందు నిలిచిన వారైతే నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహిస్తారు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేస్తుంది" అన్నాడు ప్రభువు. ఆయన సత్య స్వరూపి. ఆ సత్యస్వరూపి ఎవరిలోకి ప్రవేశిస్తాడో వారు సర్వసత్యములోకి పయనిస్తారు.

**మంచి విషయాలు:** "నీ క్రియలను నేనెరుగుదును. నీకున్న శక్తి కొంచెమై యుండినను నీవు నా వాక్యము గైకొని నా నామము ఎరుగననలేదు. ఇదిగో తలుపు నీ యెదుట తీసియుంచి యున్నాను. దానిని ఎవడును వేయనేరుడు (8వ) ఫిలదెల్ఫియ సంఘాన్ని ప్రభువు మెచ్చుకున్నాడు. ఈ సంఘంలో ప్రభువు ఏ చెడును, తప్పును కనుగొనలేదు. దీని అర్థం ఈ సంఘం పరిపూర్ణమైనది. వారి క్రియలు, వారి జీవితం ప్రభువుని సంతోషపెట్టాయి. పేరునుబట్టి కాక తీరులో కూడా సోదర ప్రేమను వ్యక్తం చేసింది. శక్తి కొంచెమైనా, ఉచితసేవ చేసింది. దేవుని గుణగణాల్ని గ్రహించి వాటినే లోకంలో ప్రతిబింబింపచేసింది. అంటే ఫిలదెల్ఫియ తన క్రియల్లో దేవుని సన్నిధికాంతిని ఇతరులకు చూపించింది. చీకటిలో ఉన్న వారికి వెలుగుగా, అవసరతలోనున్న వారికి సహాయంగా, దుఃఖంలో ఉన్నవారికి ఆదరణగా, చెరలో నున్న వారికి విడుదలగా అపాయకర పరిస్థితిలో ఉన్నవారికి రక్షణగా, రక్షింపబడు వారిపట్లను, నశించు వారిపట్లను దేవునికి సువాసనగా ఉన్నారు. వీరి కనికరముతో కూడిన క్రియలు, శక్తి కొంచెమైనను, వాక్యమును గైకొని దేవుని నామమును ఎరుగననలేదు. శ్రమల్లో కూడ ప్రభువును ఎరుగననలేదు. జీవితంలో ఎదురయ్యే నిరాశ నిస్పృహలు, శ్రమలు, సమస్యలు, ఆర్థిక యిబ్బందులు అన్ని ఓర్చుకున్నారు. అన్నిటిని తాళుకున్నారు. అన్నిటిని నమ్మారు, అన్నిటిని నిరీక్షించారు. అన్నిటిని ఓర్చారు. శక్తి కొంచెమే అయినా దేవుని అత్యంత శక్తి మీద ఆధారపడ్డారు. దేవుని ప్రేమించు వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్న వని ఎరిగి, ఆయన నామమును ఎరుగమనలేదు. ఆయనను ఎరుగమంటే ఆయన మనలను ఎరుగనను. పేతురు ఆయన్ని ఎరుగనని బొంకాడు. ఫిలదెల్ఫియ సంఘం అలా కాక, దేవుని వాక్యాన్ని గైకొన్నారు. "ఆయన నామమును ఒప్పుకొనుచు" (హెబ్రీ. 13:15) జీవించాలని ప్రభువు మనతో మాట్లాడుచున్నాడు. ఇదిగో తలుపు నీ యెదుట తీసి యుంచాను, ప్రభువు ద్వారాన్ని తెరచి ఉంచినప్పుడు మనము చేయగలిగింది చేయాలి. ఆయనే రక్షణ ద్వారము (యోహాను 14:6), సహవాస ద్వారము (3:20), విశ్వాస ద్వారము (అపొ.కార్య. 14:27), అనుకూల ద్వారము (1కొరింథీ. 16:7), సువార్త ద్వారము (కొలస్సీ. 4:3,4), ప్రభువు ద్వారాన్ని తెరువగా భూలోకంలో ఏ మానవుడు లేక ఏ శక్తిగాని దాన్ని మూయలేదు. సాక్ష్యమివ్వటానికి, వాక్యం చెప్పటానికి అవకాశ ద్వారాలు తెరచి ఉంచినప్పుడు సేవ చేయాలి.

**వాగ్దానము :** "యూదులు కాకయే తాము యూదులమని అబద్ధమాడు సాతాను సమాజపు వారిని రప్పించెదను వారు వచ్చి నీ పాదముల యెదుటపడి నమస్కారము చేసి, ఇదిగో, నేను నిన్ను ప్రేమించితినని తెలిసికొనునట్లు చేసెదను" (9వ). వీరు స్ముర్న సంఘంలో చెప్పబడ్డ "సాతాను సమాజమే" సాతాను సమాజపు వారి వలన ఈ అబద్ధపు యూదులు బలవంతంగా తమ బోధనలచేత ఫిలదెల్ఫియ సంఘ విశ్వాసుల్ని పాడు చేయ ప్రయత్నించారు. సాతాను సమాజం వారి వాదనేమంటే రక్షించబడటానికి విశ్వాసం మాత్రమే చాలదు. సున్నతి పొందాలి, దాంతోపాటు ధర్మశాస్త్రాన్ని పాటించాలన్నది వీరి తీవ్రవాదన (అపొ.కార్య. 15:5). ఇలాంటి సిద్ధాంతాలతో ప్రభువు సంఘాన్ని పాడుచేసి సాతాను సమాజాన్ని కట్టాలని ప్రయత్నించారు. అయితే వాళ్ళు వచ్చి, నీకు సాగిల పడేటట్లు చేస్తానని ప్రభువు మాట్లాడుచున్నాడు. దేవుడు స్వరక్త మిచ్చి సంపాదించిన సంఘాన్ని ప్రేమించి, కళంకమైననూ ముడతయైనను, అట్టిది మరి ఏదైనను లేకుండా ఉండేటట్లు చూసే వాడని తెలియజేస్తున్నాడు. అంతేకాదు, సంఘాన్ని కాపాడటంలో శ్రద్ధగలవాడు ప్రభువని శత్రువులు గ్రహించేటట్లు చేస్తానని వాగ్దానం చేస్తున్నాడు. "వారు వచ్చి నీ యెదుట సాగిలపడెదరు" (యెషయా 45:14). మంచి సంఘాల్ని పాడు చేయటమే సాతానుగాడి పని. గనుక వాణ్ణే విశ్వాసుల కాళ్ళ దగ్గరకి ప్రభువు నడిపిస్తానన్నాడు. **(సశేషం)**

సాక్ష్యము

# ఆచార్య ఆరార్కే మూర్తిగారు

దైవజనుడైన ఆచార్య రాయసం రాధాకృష్ణ మూర్తి గారిని దేవుడు మనదేశానికి, రాష్ట్రానికి, ప్రపంచమంతటికి చీకటిలో ఉన్నవారిని వెలుగులోనికి, సత్యములోనికి నడి పించుటకును, ఏకైక నిజ దేవుని తెలుసుకొనుటకు దేవుడు ప్రసాదించిన వరమేగాని, మరొకటి కాదని ఘంతాపదంగా చెప్పదమైనది. క్రైస్తవ్యం ఒక కులానికి, మతానికి చెందినదని భ్రమపడుతున్న ఈ ప్రజల మనోనేత్రాలు తెరువజేయబడ టానికి దేవుడు జరిగించిన గొప్ప ఆధ్యాత్మిక సంఘటన. ఆర్.ఆర్.కె.గారి వాక్య ప్రచారం ద్వారా ఎందరో 'యేసుక్రీస్తు అందరికి ప్రభువు' అని తెలుసుకొని రక్షింపబడునట్లు 'స్పందన' పత్రికలలో సాక్ష్యమిస్తున్నట్లు తెలుసుకొంటున్నాము కదా! ఇందును బట్టి నా ఆలోచన తెలియజేయడ మేమంటే నేను చీమకుర్తిలో 1969 – 1974 వరకు మెయిన్ స్కూల్ నందు హెచ్.యం.గా ఉద్యోగం చేసాను.

ఒక రోజు స్కూలు నుండి వచ్చి మధ్యాహ్నం భోజనం అయిన పిమ్మట మంచంపై పడుకొని పైకి చూస్తూ ఆలోచి స్తున్నాను. ప్రభువుతో మాట్లాడుతున్నాను. నాకు కూడా తెలియదు ఇక్కడ క్రైస్తవులను దళితులు లేక హరిజనులు అంటారని. ఎందుకంటే నా స్వస్థలం రాయలసీమ అనంత పురం, సి.యస్.ఐ. సంఘం లేక చర్చ్‌కి సంబంధించిన వారము. చిన్నప్పుడే చిలకరింపు బాప్తిస్మము. అంటే యేసుప్రభువు ఎనిమిదవ రోజున సున్నతి పొంది నామ కరణం చేయబడినట్లు మేము కూడా యూదులవలె నిష్టా గరిష్టులం. చిలకరింపు తర్వాతే నామకరణం చేయబడతాం. ఇక వేరే బాప్తిస్మం ఉండదు. అలాగ మేము క్రైస్తవులం. మాకు ఏ కులం ఉండదు. చిన్నప్పటి నుండే పరిశుద్ధ గ్రంథం ముఖ్యమైనది. మేము ఒ.సి.లకు చెందినవారం. ప్రతి ఆదివారం చర్చికి తప్పకుండా వెళ్తాము. దశాజ్ఞలు, కొండమీద ప్రసంగం, ప్రభువు ప్రార్ధన కీర్తన 1:23లో ఇవన్నీ బాల్యం నుండే కంఠత. బైబిలు గ్రంథం నుండి ఎన్నో కథలు, ఆది కాండం నుండి తల్లిదండ్రులు నేర్పుతారు. అమ్మ, నాన్న లిద్దరు రిటైర్డ్ టీచర్స్. క్రమంగా భయభక్తులతో పెంచబడ్డాము. ఆదివారం పాస్టర్‌గారు లేనప్పుడు నాన్నగారే వాక్య పరిచర్య చేసేవారు. పాడేవి ఆంధ్రక్రైస్తవ కీర్తనలు. దురలవాట్లు గానీ, దుర్వ్యసనాలు గాని మా కుటుంబంలో పనికిరావు. ఇంకా చెప్పాలంటే మేమే నిజక్రైస్తవులం. క్రీస్తును ధరించినవారం నీతిసూర్యుడైన దేవుడు క్రీస్తే.

ఈ ప్రాంతానికి వివాహాన్నిబట్టి నేను రావలసి వచ్చింది. కీర్తన 40:2,3 ప్రకారం మోసపోయి, తెలియక చేసుకున్నం దుకు అష్టకష్టాలకులోనయ్యాను. వివాహమవగానే అతడు తాగుడుకు, వ్యభిచారానికి లోనైనవాడని తెలిసింది. వాళ్ళెవరో, మనమెవరో, మా అమ్మనాన్నగారు వద్దన్నారు గాని నేనిష్టపడినందున కాదనలేక పోయారు. ఇక కాదనలేక, చేసేదిలేక ప్రభువే నా సమస్తమని ప్రభువును ఆనుకొని జీవించుచూ నా బిడ్డలను దేవుని భయంలో పెంచగలుగు తున్నాను.

1957లో మా పెళ్ళైనది. ఆయనను చేసుకున్నందుకు పల్లెటూరులో ఒక చిన్నపల్లెలో అంటరానివారిగా ఉన్నాము. మేము నాలుగైదు తరాలనుండి, క్రైస్తవులముగా ఉండి మొత్తం ఫీజులు కట్టి చదివాము. మాది పెద్దకుటుంబము. ఆరుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. నేను ఏడవ దానను. ఏడు సంపూర్ణ సంఖ్య. అందరూ రక్షించబడినవారే. బ్రాహ్మణులకు సమానం. క్రీస్తే బ్రాహ్మణుడు. మా ఇంట్లో ప్రార్ధన, వాక్య పారాయణం ఉంటుంది. మా ఇంట్లో పద్ధతులకు, వీరి పద్ధతులకు తూర్పు పడమరంత వ్యత్యాసం. ఎప్పుడూ త్రాగుడు, త్రాగి త్రాగి ఒకటే అల్లరి. నేను బైబిలు చదువుకున్నా, ప్రార్ధన చేసుకున్నా వారికి నచ్చదు. ఎన్నో దెబ్బలకు, హింసలకు, కష్టాలకు, తిట్లకు గురయ్యాను. నా ప్రభువు నాకు తోడుగా ఉండి అన్ని విధములుగా కాపాడాడు. బదిలీ వలన పది సంవత్సరాలకు బయటికి

రాగలిగాను. ఆ పల్లె సొదొమ గొమెఱ్ఱావలె దగ్ధమైనది. ఆ పల్లెలో ఉన్న రోజులలోనే ఎడమప్రక్క రోకలితో తలపై, మరొకసారి కుడిచెవిపై వెనుక నుండి వచ్చి బాధగా చెవిలోని గూబ పగిలి గుమ్ అను శబ్ధము, దమ్ములు పడి వినికిడి లేనితనము సంభవించినది. ఆ బలహీనతలే అధికమైనది ఇప్పుడు.

ఇది అప్పటి మా కుటుంబాల పరిస్థితులు. ఒకరోజు చీమకుర్తిలో మంచముపై పడుకొని ఇంటి పైకప్పు చూస్తూ ప్రభువుతో "ప్రభువా! నీవు రాజులకు రాజువు, ప్రభువులకు ప్రభుడవు, సృష్టికర్తయైన దేవుడవు. ఇంతగొప్ప దేవుడవైన మిమ్ములను క్రైస్తవులంటే దళితుల దేవుడంటారు. క్రిస్టియన్స్ అంటేనే మాదిగలంటారు అని ప్రశ్న వేసుకుంటున్నాను. అందుకేనేమో! మిమ్మును లోకస్తులు, అన్యులు నిజదేవుడ వని తెలుసుకొనలేకుండా ఉన్నారు. ఒక బ్రాహ్మణుడు గాని, మిమ్మును నమ్ముకొని వాక్యం బోధిస్తుంటే ఎంతమంది మిమ్మును ఆకర్షించుకుందురో గదా! నమ్ముకొని రక్షించ బడుదురో గదా అని అట్లు ఆలోచిస్తూ ఇంకా ఏమేమో తల పోసుకుంటూ లేచి తిరిగి స్కూలుకి మధ్యాహ్నం వెళ్ళి పోయాను.

1976వ సంవత్సరం మద్దులూరు బదిలీ అయింది. అక్కడ ఒకరోజు స్కూలు నుండి సాయంత్రం ఇంటికి వచ్చాను. వంటింట్లో ఉన్నాను. ఆ సాయంత్రం రేడియో పెట్టారు. మా అమ్మాయిలు రేడియోలో వాక్యం వస్తుందని చెప్పారు. నేను వెంటనే వెళ్ళి రేడియోకు దగ్గరగా ఉండి, చెవి దగ్గర పెట్టుకున్నాను. నా పేరు ఆరోగ్యమూర్తి అని చెబుతున్నారు. ఎవరో ఆరోగ్యమూర్తి అని సరిగా విన్నాను. మాది గోవిందపురం. నాపేరు ఆర్.ఆర్.కె.మూర్తి. రాయసం రాధాకృష్ణమూర్తి. బ్రాహ్మణులం అని ఇంకా చెప్పినారు. అప్పుడు నాకు చీమకుర్తిలో నేను ప్రభువు దగ్గర చేసిన ఆలోచన, విజ్ఞాపనకు, ఇది జవాబని గ్రహించి ప్రభువునకు స్తోత్రములు చెల్లించినాను. దేవుడే నాప్రార్ధన ఆలకించి మూర్తిగారిని తన సేవ కొరకు ప్రత్యక్షపరచుకొన్నాడని నా విశ్వాసం. తరువాత ఉత్తరాల ద్వారా పరిచయం ఏర్పడింది. ఐదు సంవత్సరాలు బైబిలు గ్రంధాన్ని వ్యాఖ్యానం చేశారు. అప్పుడు వింటూ ఎన్నో పాఠాలు మేము నేర్చుకున్నాము. అప్పటికీ సంతనూతలపాడు ట్రాన్స్‌ఫర్ అయి వచ్చినాను. అక్కడ 9 సంవత్సరాలు ముగిసింది. 1989, అక్టోబరు రిటైర్డ్ అయ్యాను. తర్వాత చీమకుర్తిలో దేవుడు ఒక గృహము ఇచ్చాడు. 1989 డిసెంబరులో అక్కడ చేరాము. మా పెద్దబ్బాయి క్లైమెంట్‌జోన్స్ బాబుకు వివాహం ఏర్పా టైనది. ఆచార్య ఆర్.ఆర్.కె.మూర్తిగారిని రమ్మని కోరుతూ నేను ఉత్తరం వ్రాశాను. ఆల్‌రైట్, తప్పకుండా వస్తానని తెలిపి బ్రదర్. దేవదానం, ఆర్.ఆర్.కె. అన్నయ్యగారు వచ్చి పెండ్లి చేశారు. ఆయన తగ్గింపు, నిరాడంబరత్వం, ప్రేమ, నెమ్మదితనం, నాకు ఎంతో నచ్చాయి. దేవునికి స్తోత్రములు. ఆయన ఇప్పుడు మహిమలో ఉన్నారు. ఒకనాడు రక్షించబడిన వారందరు అక్కడ చూస్తారు. ఈ విధంగా ఆయన తోటి నా ఆధ్యాత్మిక అనుభవం. దేవుడు మనలందరిని సమృద్ధిగా దీవించి ఆశీర్వదించును గాక!

మరొక విషయం – బ్రాహ్మణ్యం క్రీస్తుకు దూరంగా ఉండిపోవడం, నాకు ఎముకలు విరిచినంత బాధ కలిగి స్తుందని, ఇంతటి ఆధ్యాత్మిక సంపత్తు క్రీస్తులో ఉంటే లేని పోని అపోహలతో క్రీస్తును తిరస్కరించటం సబబు కాదని, 'దైవజనులు ఆరార్కే మూర్తిగారు తన సాక్ష్యంలో వ్రాశారు. ఇది ఎంతో గొప్ప ఆధ్యాత్మిక సత్యం. ఇందునుబట్టి టి.వి.లలో రేడియోలలో గొప్ప సభలలో, దైవజనుని వాక్య ప్రచారం ద్వారా అనేకులు విని, చూచి 'వినుట వలన విశ్వాసము కలుగును వినుట క్రీస్తును గూర్చిన మాట వలన కలుగును' రోమా 10:17 అను వాక్యం నెరవేర్చబడి ఎందరు క్రీస్తును నమ్ముకొని రక్షించబడి మహిమలోనికి వెళ్ళియుంటారో గదా! గనుక ఇది ఒక గొప్ప రక్షణ కార్యమేగాని మరొకటి కాదు. గనుక ఆర్.ఆర్.కె. అన్నయ్యగారు ఎంత ధన్యులో! ఇందును బట్టి నా ఆలోచన, నా ఉద్దేశ్యము, నా విజ్ఞాపన దేవుని కిష్టమై, ఆయన చిత్తమై నెరవేరిందని నాకెంతో సంతోషము. ప్రభువుకు స్తోత్రములు!

# రెండు కాసులు

లూకా సువార్త 21వ అధ్యాయములో ఓ బీద విధవరాలు తన దగ్గర ఉన్న రెండు కాసులు చందా పెట్టెలో ఎందుకు వేసింది? రెండు కాసులు అంటే ఏదో పనికి రాని పైసలు కాదు. వాటితో ఆమె ఒక పూట భోజనము చెయ్యవచ్చు.

100 సంవత్సరాల క్రితం ఒక పైసాకి ఇప్పుడు ఒక రూపాయికి ఇచ్చే బోండా ఒకటి ఇచ్చేవారు. అంటే అరవై సంవత్సరాల క్రితం ఒక కాసు ఇప్పుడు ఒక రూపాయి. మరి – 2000 సంవత్సరముల క్రితం ఒక కాసు ఎంత? ఆమె కానుకల పెట్టెలో వేసిన రెండు కాసులు చాలా విలువైనవే! అయితే ఆమె దగ్గర ఉన్నది అదే. ఆమె తన దగ్గర ఉన్నదంతా దేవునికి ఇచ్చింది. ఎందుకు? దేవుని గుడిలో పాస్టరుగారి (యాజకుని) పోషణ కొరకా? ఆమె ఆ డబ్బులు మరి దేనికైనా వాడుకోవచ్చు. కానీ ఆమె తన దగ్గర ఉన్నది అంతా దేవునికి ఇవ్వాలనుకున్నది. ఆమె దగ్గర ఇంకా డబ్బులు ఉన్నా అవి కూడా ఆ రోజు ఆ కానుక పెట్టెలో వేసి ఉండేది.

అలా డబ్బులు కానుకల పెట్టెలో వేస్తే దేవుడు తనకు ఇంకా ఇస్తాడని ఆమె వెయ్యలేదు. దేవునికి కానుక ఇవ్వటం ఆమె అలవాటు. అలా ఇవ్వటంలో ఉన్న ఆనందం ఆమెకు తెలుసు. ఇంతకుముందు ఆమె చాలాసార్లు తన దగ్గర ఉన్నదంతా కానుకల పెట్టెలో వేసింది. ఇప్పుడు వేసింది. దేవుడు తనకు మళ్ళీ ఇవ్వాలని తండ్రికి షరతు పెట్టలేదు. ఇవ్వటం ఆమె అలవాటు. ఇతరులకు ఇచ్చి తాను సంతోషపడటంలో ఎంత ఆనందం ఉందో ఆమెకు తెలుసు.

పూర్వం వ్యక్తుల ద్వారా బ్యాంకులు నడుపబడు చుండేవి. ఒక పాస్టరుగారు ఓ బ్యాంకు యజమాని దగ్గరకు బయలుదేరాడు. ఆ బ్యాంకు దివాలా తీస్తుంది. ప్రార్ధన చేసి వస్తానని బయలుదేరాడు. బ్యాంకు యజమాని దగ్గర ప్రార్ధన చేసిన తర్వాత అతను వెయ్యిరూపాయల చెక్కు పాస్టరుకు ఇచ్చాడు. కానీ పాస్టరు "అయ్యా! మీరు ఇబ్బందులలో ఉన్నారు. బ్యాంకు మూతపడింది, వద్దండి" అన్నాడు. ఆ యజమాని "ఔను కదా! మా బ్యాంకు మూసి వేస్తున్నాము" అని ఆ పాస్టరు చేతిలోని చెక్కును తీసుకొని పదివేల రూపాయలకు మరియొక చెక్ వ్రాసి ఇచ్చాడు. "ఔను, మీకు ఇచ్చే ఆఖరి చెక్ ఇదే కదా!" అన్నాడు. ఇవ్వగలిగిన స్థితిలో దేవునికి ఇవ్వగలిగినంత ఇవ్వటం – దేవుడు బీదవాడని కాదు, ఆ పాస్టరుని పోషించలేడని కాదు. తను దేవుని పేరిట ఇచ్చి తన హృదయానికి నెమ్మది పొందటం.

ఓ ఇంటి యజమాని పెరట్లో కూరగాయల విత్తనాలు పెడుతున్నాడు. చక్కగా విత్తనాలు పెట్టి నీళ్ళు పోసి ఇంట్లోకి వచ్చాడు. ఆయన భార్య పెరట్లోకి వెళ్ళి "మిగిలిన విత్తనాలు ఇవ్వండి పెరట్లో పెడతాను" అన్నది. "ఇక స్థలం లేదు. నేను విత్తనాలు పెట్టి వచ్చాను" అన్నాడు. "అయ్యో! ఇంకా చాలా స్థలం ఉందయ్యా! నా వెంట రండి" అని మిగిలిన విత్తనాలు అన్నీ పెట్టి వచ్చింది.

మనం దేవుని పేరిట ఇచ్చే ప్రతిపైసా మరో వెయ్యి పైసలను తెస్తుంది అని నమ్మిన వారెవరు? దేవుడు నమ్మక మైన వాడు కదా! పాస్టరు ముఖం చూసి చందా ఇవ్వకూడదు. పాస్టరు ముఖం మనం చూసినా, చూడకపోయినా ప్రభువు చూస్తున్నాడు. అలా దేవుని విశ్వసించకుండా చేసే సేవ సేవకాదు. పనిచ్యేయటం వరకే సువార్తికుని బాధ్యత అని సేవచేసేవారు అనుకోవాలి. నేను బీద సేవకుడను అని ఎన్నడు చెప్పకూడదు. ఉదయాన్నే నిద్ర లేచిన కాకి కొరకు ఈ భూమి మీద ఆహారం సిద్ధపరచి ఉంచిన దేవుడు తన సేవకునికి సిద్ధ పరచలేడా? ఆ సువార్తికుడు యధార్ధపరుడు కానందు వలన బీదసేవకుడు అయ్యాడు.

మన ఇంటికి వచ్చే క్రైస్తవ ఆధ్యాత్మిక పత్రికలకు చందా పంపించని వారందరూ బీదలే కదా! దేవునికి ఇవ్వని దేవుని డబ్బు మందులషాపుకు వెళ్తుంది. అప్పుడు అది కల్తీమందు అయినా, అసలుకి పదింతలు అన్యాయంగా షాపతను అమ్మినా ఆలోచించము. కానీ ఈ మందుల కొరకు ఎందుకు డబ్బు ఖర్చు చెయ్యవలసివచ్చిందో ఆలోచించము.

# బైబిలు కథలు - యాకోబు

పిల్లలూ బాగున్నారా? వేసవి సెలవులు ముగుస్తున్నాయి కదా! మరి స్కూలుకు వెళ్ళడానికి రెడీ అవుతున్నారా? మీలో ఎంతమంది ఈ సెలవుల్లో బైబిలు పూర్తిగా చదివారు? ఒకవేళ ఎవరైనా చదివి వుంటే దేవుడు మిమ్మును గొప్పగా ఆశీర్వదించి ఈ సంవత్సరం మీ చదువులో గొప్ప విజయం దయచేస్తాడు. మరి మనం కథలోకి వెళ్దాము.

యాకోబు తన మామయైన లాబానుతో తన జీతము గురించి మాట్లాడుతూ, గొఱ్ఱెలు, మేకల మందలలో పొడలైనను, మచ్చలైనను, నల్లనివి నాకు జీతమగును అని చెప్పినప్పుడు లాబాను అందుకు ఒప్పుకొని, మందలో ఉన్న చారలు, మచ్చలు, పొడలు, నల్లని గొఱ్ఱె మేకలను వేరు చేసి తన కుమారులకు అప్పగించి, తనకు యాకోబుకు మూడు దినముల ప్రయాణమంత దూరములో వాటిని ఉంచెను. చారలు, మచ్చలు, పొడలు, నల్లనివి, యాకోబు మేపుచుండెను. అప్పుడు యాకోబు చినారు, జింగిసాలు అను చెట్ల చువ్వలు తీసికొని, ఆ చువ్వలలో తెల్లని చారలు కనబడేటట్లు అక్కడక్కడ తొక్కలు వలిచి, మందలు నీళ్లు త్రాగటానికి వచ్చినప్పుడు అవి చూలు కట్టుటకు తాను ఒలిచిన చువ్వలను మందలు నీళ్ళు త్రాగుటకు వచ్చు కాలువలలోను నీళ్ళగాళ్ళలోను వాటిని పెడతాడు. అప్పుడు ఆ మందలు ఆ చువ్వల యెదుట చూలు కట్టి చారలైనను, పొడలైనను, మచ్చలైనను గల పిల్లలను ఈనెను. ఆ విధంగా మందలు అభివృద్ధి చెందటం వలన యాకోబు చాలా గొప్పవాడు అవుతాడు. లాబాను కుమారులు యాకోబు యొక్క అభివృద్ధిని చూసి అసూయ పడతారు.




అప్పుడు యాకోబు రాహేలు, లేయాతో "మీ తండ్రి కటాక్షము నిన్న మొన్న ఉన్నట్లు ఇప్పుడు నా మీద లేదని నాకు కనబడుతుంది. అయితే నా తండ్రి యొక్క దేవుడు నాకు తోడైయున్నాడు. మీ తండ్రికి నా యావచ్ఛక్తితో కొలువు చేశానని మీకు తెలుసు కదా! కలలో నాకు దేవుని దూత కనబడి, నన్ను ఇక్కడ నుండి బయలుదేరి నేను పుట్టిన దేశమునకు వెళ్ళమని నాతో చెప్పెను" అని అంటాడు. అప్పుడు రాహేలు లేయా "యింక మా తండ్రి యింట మాకు పాలుపంపులు ఎక్కడివి? అతడు మమ్ములను కూడా పరాయి వాళ్ళలాగా చూస్తున్నాడు. మాకు రావలసిన ఆస్తి అంతా తీసుకున్నాడు. అదంతా మాది, మా పిల్లలది కదా. కాబట్టి దేవుడు నీతో చెప్పినదంతా చెయ్యి" అని చెప్పినప్పుడు యాకోబు తన భార్యాబిడ్డలను, తన ఆస్తినంతా తీసుకొని పద్దనరాము నుండి బయలుదేరి కనాను దేశమునకు బయలుదేరతాడు. అప్పుడు లాబాను గొఱ్ఱెల బొచ్చు కత్తిరించుటకు వెళ్ళి ఉంటాడు. అప్పుడు రాహేలు తన తండ్రి ఇంట్లో ఉన్న గృహ దేవతలను దొంగిలించి తనతో తీసుకెళ్తుంది. యాకోబు తాను వెళ్ళే విషయం తన మామయైన లాబాను చెప్పకుండా వెళ్ళిపోతాడు.

యాకోబు పారిపోయాడని మూడు రోజుల తర్వాత లాబానుకు తెలిసి, తన బంధువులను వెంటబెట్టు ఏడు రోజులు ప్రయాణం చేసి, గిలాదు కొండ మీద యాకోబును కలుసుకుంటాడు. అయితే ఆ రాత్రి దేవుడు లాబానుకు కలలో కనబడి, యాకోబుతో మంచిగాని, చెడుగాని

మాట్లాడవద్దు అని చెప్తాడు. అప్పుడు లాబాను యాకోబుతో "నువ్వెందుకు నాకు చెప్పకుండా నా కుమార్తెలను తీసుకొని పోయావు? నాకు చెప్తే నేను మేళతాళాలతో పంపించే వాడిని కదా! ఇప్పుడు నీకు ఏమైనా హాని చెయ్యవచ్చు, కానీ పోయిన రాత్రి నీ తండ్రి దేవుడు నా కలలో కనబడి నీతో మంచిగాని, చెడుగాని చెయ్యవద్దు అని చెప్పాడు. నీకు నీ దేశము వెళ్ళాలని వుంటే వెళ్ళు, నా గృహ దేవతలను ఎందుకు దొంగిలించావు?" అని అంటాడు.

అప్పుడు యాకోబు "నీతో చెప్తే నన్ను వెళ్ళనియ్యక, నా భార్యలను బలవంతముగా తీసుకుంటావని చెప్పలేదు, నీ గృహదేవతలు ఎవరి గుడారములో దొరికితే వాళ్ళను బ్రతకనియ్యను" అని చెప్తాడు. అప్పుడు లాబాను అందరి గుడారాలు వెదకుతూ రాహేలు గుడారములోకి వెళ్తాడు. రాహేలు ఆ విగ్రహాలు తీసుకొని ఒంటె సామాగ్రిలో పెట్టి, దాని మీద కూర్చుని తండ్రితో "తమరి ముందు నేను లేవలేనందుకు కోపపడవద్దు, నాకు ఒంట్లో బాగాలేదు" అని చెప్తుంది. లాబాను ఎంత వెదకినా విగ్రహాలు కనబడవు. అప్పుడు యాకోబు కోపపడి, "నువ్వు కోపంతో నన్ను ఎందుకు తరుముతున్నావు? నేను ఏం పాపం చేశాను? నువ్వు అన్నీ వెదికావు కదా నీ వస్తువులు ఏమైనా దొరికాయా? నీ కుమార్తె కోసం 14 సం॥లు, నీ మంద నిమిత్తం 6 సం॥లు పని చేశాను, అయినా నువ్వు నా జీతము పదిసార్లు మార్చావు. నా తండ్రి దేవుడు నాకు తోడైయుండని యెడల, నీవు నన్ను వట్టి చేతులతోనే పంపి వేసియుందువు. దేవుడు నా ప్రయాసము, కష్టము చూసి పోయిన రాత్రి నిన్ను గద్దించాడు" అని అంటాడు. అప్పుడు లాబాను "అయితే మనిద్దరం ఒక నిబంధన చేసుకుందాం" అని చెప్పినప్పుడు, యాకోబు ఒక రాయి తీసి దానిని స్తంభముగా నిలబెట్టి, రాళ్ళు తెచ్చి కూర్చుమని తన బంధువులతో చెప్తాడు. ఆ రాళ్ళ కుప్పకు లాబాను యగర్ శాహదూతా అని పేరు పెడతాడు. అయితే యాకోబు దానికి గలేదు అని పేరు పెడతాడు. అలా వారు ప్రమాణం చేసుకొని, ఆ రాత్రి భోజనము చేస్తారు. తెల్లవారి లాబాను తన కుమార్తెను ముద్దు పెట్టుకొని వెళ్ళిపోతాడు.

యాకోబు తన త్రోవను వెళ్లుచుండగా దేవదూతలు అతనికి ఎదురు వస్తారు. అప్పుడు యాకోబు వారిని చూచి, ఇది దేవుని సేన అని చెప్పి ఆ చోటుకి మహనయీము అని పేరు పెడతాడు. తర్వాత యాకోబు తన అన్నయైన ఏశావు దగ్గరకు మనుష్యులను పంపిస్తాడు. వాళ్ళు తిరిగి వచ్చి మీ అన్నయైన ఏశావు 400 మందితో నిన్ను ఎదుర్కోడానికి వస్తున్నాడు అని చెప్తారు. అప్పుడు యాకోబు భయపడి తన దగ్గర ఉన్న జనులను మందలను రెండు గుంపులుగా చేశాడు. తన అన్న ఒక గుంపు మీద పడితే ఇంకో గుంపు తప్పించుకోవచ్చని.

అప్పుడు యాకోబు తన భార్యలను, తన 11 మంది పిల్లలను తీసుకొని యబ్బోకు రేవు దాటి పోతాడు. వారిని తనకు కలిగినదంతా రేవు దాటి పంపివేసి, తను ఒంటరిగా నిలబడిపోతాడు. అప్పుడు యాకోబు దేవునికి ప్రార్ధన చేస్తాడు. ఒక నరుడు తెల్లవారు వరకు అతనితో పెనుగులాడెను. తాను అతనిని గెలవకుండుట చూచి తొడ గూటి మీద అతనిని కొడతాడు. ఆయన-తెల్లవారు చున్నది గనుక నన్ను పోనివ్వు అని అన్నప్పుడు యాకోబు నీవు నన్ను ఆశీర్వదించితేనే గాని నిన్ను పోనియ్యను అంటాడు. అప్పుడు ఆయన "నీ పేరేమిటి?" అని అడిగినప్పుడు "యాకోబు" అని చెప్తాడు. "దేవునితో, మనుష్యులతో పోరాడి గెలిచావు కాబట్టి ఇక మీదట నీ పేరు ఇశ్రాయేలే గాని యాకోబు అనబడదు అని చెప్పి యాకోబును ఆశీర్వదించి వెళ్ళిపోతాడు. అప్పుడు యాకోబు నేను దేవుని ముఖాముఖి చూచినప్పటికీ నా ప్రాణము దక్కినది అని చెప్పి ఆ చోటుకి పెనూయేలు అను పేరు పెడతాడు. అతడు అక్కడ నుండి బయలుదేరినప్పుడు తెల్లవారుతుంది. యాకోబు కుంటు కుంటూ నడుస్తూ వెళ్తాడు.

పిల్లలూ! యాకోబు కథ పూర్తి కావస్తుంది. వచ్చే నెలలో మనం యోసేపు కథ తెలుసుకుందాము. యాకోబుని దేవుడు తల్లి గర్భంలోనే ఎన్నుకుని ఎంతో గొప్ప వానిగా చేస్తాడు. మనం కూడా దేవునికి లోబడి, దేవున్ని ప్రేమిస్తే మనల్ని కూడా దేవుడు ఎంతో గొప్పగా ఆశీర్వదిస్తాడు. దేవుడు మిమ్మును దీవించును గాక!

సాక్ష్యము

# స్వస్థపరచు దేవుడు

ప్రకాశం జిల్లా తిమ్మసముద్రంలో విశ్వ బ్రాహ్మణు లైన ధరణికోట జాలయ్యగారు మాతండ్రి, చంద్రకాంతమ్మ గారు నా తల్లి. వారికి ఎనిమిదిమంది సంతానము. ఐదుగురు మగపిల్లలు నేను రెండవవాడిని. ముగ్గురు ఆడపిల్లలు.

మేము పూర్తిగా విగ్రహారాధికులము. మా తండ్రిగారు 1987లో డెబ్భై మూడు సంవత్సరాల వయస్సులో మరణించారు.

తిమ్మ సముద్రము గోరంట్ల వెంకన్న హైస్కూలులో యస్.యస్.యల్.సి. చదివి ఎ.సి. కాలేజి గుంటూరులో కాలేజిలో ప్రి యూనివర్సిటి చదివి చీరాల వి.ఆర్.యస్. అండ్ ఐ. ఆర్.యన్. కాలేజిలో బి.యస్.సి. చదివాను. రెండవ సంవత్సరము చదువుచుండగా రైల్వేలో ఉద్యోగము కొరకు అప్లికేషన్ పెట్టాను. మొదటిసారి ఫెయిల్ అయ్యాను. రెండవసారి పరీక్షలో నలుగురిలో నేను ఒకడినే పాస య్యాను. కాబట్టి దేవునిక్రియలు అప్పుడే నా జీవితములో ప్రారంభమయినవి నమ్మాను.

విజయవాడ డివిజనులో ఖాళీ లేనందున గుంతకల్ డివిజన్‌లో అపాయింట్‌మెంట్ ఇచ్చారు. తర్వాత తెనాలి బదిలీ అయ్యాను. అప్పుడు మార్చి పదవ తారీఖున, 1966లో అప్పికట్ల దగ్గర నందూరి ఇటికంపాడు గ్రామము లోని శ్రీ మృత్యుంజయాచారి ఏకైక కుమార్తె శ్రీ లక్ష్మిగారితో వివాహము అయినది.

ఆమె నిష్ట కలిగిన హిందూ స్త్రీ. పూజలు చేసేది. కులపట్టింపు ఎక్కువ. నలుగురు అబ్బాయిలు పుట్టారు. అందరికి వెంకటేశ్వరస్వామి పేరు వచ్చేటట్లుగా పేర్లు పెట్టుకొన్నాము.

మా రెండవ కుమారుడు ప్రసాద్ రైల్వేలో పనిచేస్తూ ఓ పెద్ద సమస్యతో ఇబ్బంది పడసాగాడు. యేసుప్రభువును నమ్ముకొనినందున అందులోనుండి బయటపడి యేసు ప్రభువును నమ్ముకొని బాప్తిస్మము తీసుకొని ఇంట్లో తల్లిదండ్రులకు అన్నదమ్ములకు యేసును గూర్చి సాక్ష్య మిస్తుండేవాడు.

నా భార్యకు జబ్బు చేసినప్పుడు అనేకమైన క్రైస్తవ సహోదరులు సహోదరీలు మా ఇంటికి వచ్చి స్వస్థత కొరకు ప్రార్థించేవారు. ఆమె యేసును నమ్ముకొని జూలైనెల మూడవ తారీఖున 2000వ సంవత్సరంలో చనిపోయింది.

నాకు చాలా దురలవాట్లు ఉండేవి. నేను యేసు ప్రభువును నమ్ముకొని రక్షింపబడి అన్ని దురలవాట్ల నుండి విడుదల పొందాను. ప్రసాద్ 1996లో బాప్తిస్మము తీసు కున్నాడు. అతని భార్య 1999లో బాప్తిస్మము తీసుకున్నది. పెద్దకొడుకు 2007లో, కోడలు కూడా బాప్తిస్మము తీసుకున్నది. నేను బాప్తిస్మము తీసుకొని అబ్రాహాము సామ్యేలుగా పేరు మార్చుకున్నాను.

ఉద్యోగరీతిగా నేను డిప్యూటి చీఫ్ కంట్రోలర్‌గా విజయవాడలో రిటైరయ్యాను.

2009 ఆగష్టులో నాకు కడుపులో విపరీతమైన నొప్పి వచ్చినది. పొన్నూరులో చిట్టిబాబు హాస్పిటల్‌లో వారం రోజులు ఉన్నాను. తర్వాత నా కుమారుడు ప్రసాద్ విజయవాడలో దేవుని బిడ్డ అయిన డా. జాషువ గారి దగ్గర ట్రీట్‌మెంట్‌లో స్కానింగ్ చేయించినప్పుడు గాల్ బ్లాడర్‌లో రాళ్ళు ఉన్నట్లు తెలిసింది. సికింద్రాబాద్‌లో రైల్వే డాక్టరుగారు ఓపెన్ సర్జరీ చేశాడు.

తర్వాత కేర్ హాస్పిటల్‌లోకి పంపారు. అక్కడ డ్రైనేజ్ హోల్‌లో ఇంకా లీకేజి ఉన్నందువల్ల కడుపులో స్టంట్ వేశారు. ఒకనెల తర్వాత ఎక్స్‌రే, స్కానింగ్‌తో వచ్చి స్టంట్ తీయించుకోమన్నారు. స్టంట్ వేసిన తర్వాత తిరిగి సికింద్రాబాద్ రైల్వేహాస్పిటల్‌కు కూడా వచ్చాను. ఒకరోజు నాకు షుగర్ డౌన్ అయి మా అబ్బాయిని కూడా గుర్తు

పట్టలేని పరిస్థితిలోకి వచ్చాను. అప్పుడు మా అబ్బాయి అక్కడ ఉన్న నర్సుకు చెబితే వెంటనే సెలైన్ పెట్టారు. నేను కోమాలోకి పోకుండా యేసుప్రభువు నన్ను కాపాడాడు.

తర్వాత నెలకు ఎక్స్‌రే, స్కానింగ్ తీసుకొని సికింద్రాబాదు వెళ్ళాను. డాక్టరుగారు వాటిని చూసి, స్టంట్ లోపల లేదు. అది బయటకు వెళ్ళిపోయింది అని చెప్పారు. దేవునికి స్తోత్రం!

డ్రైనేజి హోల్ నుండి ఆపరేషను చేసిన నాటినుండి పదిహేను నెలలు లీకేజి అవుతూనే ఉంది. చీము పట్టలేదు, నొప్పిలేదు. నేను అనేక హాస్పిటల్స్‌కు వెళ్ళాను. ఇంగ్లీషు, హోమియో, ఆయుర్వేదం దేనితో బాగు కాలేదు. విజయవాడ రైల్వే హాస్పిటల్‌లలో ఆ డ్రైనేజి హోల్ నుండి ఏదో ఇంజక్షన్ మందు ఇప్పించి ఎక్స్‌రే తీశారు. అందులో లోపల గాయం తెరుచుకుని ఉన్నట్లుగా తెలిసింది. వెంటనే రైల్వే డాక్టరు - బెడ్‌లో చేరు. ప్రమాదం ఏమీలేదు. ఆపరేషన్ నేను చేస్తాను అన్నారు. బెడ్‌లో చేరినతర్వాత గ్లోబల్ ప్రైవేటు హాస్పిటల్‌కు పంపించి యమ్.ఆర్.జి. స్కానింగ్ తీశారు. దానిలో ఓపెన్ సర్జరీ చేసినప్పుడు ఒక పెద్ద సైజులో రాయి వున్నట్లుగా రిపోర్టు వచ్చింది. అప్పుడు నేను భయపడి నన్ను ప్రైవేట్ హాస్పిటల్‌కు పంపమని డాక్టరును ప్రాధేయపడ్డాను. కానీ డాక్టరు ప్రైవేట్ హాస్పిటల్‌కు పంపడానికి ఒప్పుకోలేదు. నేను, నా రెండవ కుమారుడు ప్రసాద్, నాగార్జున ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్ళి, దానికి సంబంధించిన సర్జనును కలిశాము. మళ్ళీసర్జరీ చేయాలి. సర్జరీకి నలభై వేలు అవుతుంది అని చెప్పారు. తిరిగి రైల్వే హాస్పిటల్‌కు వచ్చి డాక్టరుగారికి చెప్పినా ఆయన ప్రైవేటు హాస్పిటల్‌కు పంపడానికి పూర్తిగా తిరస్కరించారు.

తిరిగి మళ్ళీ విజయవాడ రైల్వేహాస్పిటల్ బెడ్‌లో ఒక వారం రోజులు ఉన్నాను. వారం తర్వాత ఏ డాక్టరైతే ప్రైవేటుకు పంపనన్నాడో ఆయనే ఆ వార్డు ఇన్‌ఛార్జ్‌కి నన్ను నాగార్జున హాస్పిటల్‌కు పంపమన్నాడు. ఆవిధంగా యేసుప్రభువు ఆ డాక్టరుగారి మనసు మార్చి నన్ను నాగార్జున హాస్పిటల్‌కే పంపారు. అక్కడ డిసెంబరు తొమ్మిదవ తేదీన లాప్రోస్కోపీ ద్వారా ఆపరేషన్ చేశారు. జయకరముగా యేసుప్రభువు వల్ల బయటకు వచ్చాను. ఆర్థికమైన ఇబ్బంది లేకుండా నన్ను స్వస్థపరిచాడు. యేసుప్రభువుకు స్తోత్రం!

ద్వితీ.32:39 ప్రకారం ఇదిగో నేను నేనే దేవుడను, నేను తప్ప వేరొక దేవుడు లేడు. మృతినొందించువాడను బ్రతికించువాడను నేనే. గాయపరచువాడను స్వస్థపరచువాడను నేనే. నా చేతిలోనుండి విడిపించువాడెవడును లేడు. అను వాక్యము గుర్తుచేసుకొని దేవుని స్తుతించాను. పదవ తారీఖు జనవరి 2011న మా ఇంటి వద్ద ఎంతోమంది హిందువుల మధ్య కృతజ్ఞతా కూటము జరిపించి దేవుని మహిమపరిచాము. మహిమ, ఘనత, ప్రభావములు ప్రభువైన యేసుక్రీస్తుకు చెందును గాక!

## -: పాఠకులకు గమనిక :-

**ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్‌సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచితంగా పత్రిక పొందుతున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగుతుంది. కాబట్టి ముందుగానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసుకోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృదయంతో అర్థం చేసుకొని వెంటనే సంవత్సర చందా పంపగలరు -ఎడిటర్**

**10**

# లోకంతీరు

**(పుట్టుక చావు మధ్య సంబరం)**

## పుట్టుక

**"ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయా సంకల్పము చొప్పన యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముంగా తన కోసము నిర్ణయించుకొని మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను" (ఎఫెసీ.1:4-6)**

**పుట్టుక**

**దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికా రంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను (ఆది.2:7)**

రహస్యమందు మనం తల్లి గర్భములోనికి ప్రవేశింప బడినది మొదలు భూమ్మీదకు వచ్చే వరకు అనగా తొమ్మిది నెలల కాలంలో తల్లి గర్భంలోనికి ప్రవేశపెట్టబడిన కంటికి కనిపించని కణము, ఆకారము రూపుదిద్దుకొని, ఎముకలుగా, మాంసముగా, రక్తముగా, గుండె, ఊపిరి తిత్తులు, కాలేయము, పేగులు, కళ్ళు, ముక్కు, చెవులు, నోరు ఇలా శరీరభాగాలుగా మారి ఒక రూపాన్ని సంతరించు కుంటుంది. ఇదంతా ఒక అద్భుతమైన ప్రక్రియ. మన శరీర నిర్మాణము గురించి, శరీరములోని భాగాలు ఎలా పనిచేస్తాయో తెలిస్తే ఇంతటి గొప్ప నిర్మాణాన్ని మనకు కలుగజేసినందుకు దావీదులా మనం దేవున్ని స్తుతించకుండా ఉండలేము.

దేవుడు కలుగజేసిన అంతరింద్రియాలన్నీ విలువైనవే. ఒక కిడ్నీ కాని, గుండె కానీ, కాలేయము, రక్తము ఇవన్నీ బహిరంగ మార్కెట్లో వాటిని కొనాలంటే లక్షల రూపాయలు వెచ్చించాలి. ధనవంతులు తమ ప్రాణాలను కాపాడుకోటానికి ఎంత డబ్బు అయినా వెచ్చించడానికి సిద్ధంగా ఉంటారు. అయితే ప్రతి మనిషికి వీటన్నిటిని దేవుడు ఉచితంగా ఇచ్చాడు. "నా అంతరింద్రియము లను నీవే కలుగజేసితివి" అని దావీదు దేవునితో అంటున్నాడు. వీటిని బట్టి దేవునికి ఎంతో కృతజ్ఞత కలిగియున్నట్లు గమనించగలము.

మనం ఉదయం నిద్రలేచిన దగ్గర్నుండి మళ్ళీ రాత్రి పడుకోబోయే వరకు, నిద్రపోయే టప్పుడు కూడా మన శరీర బాగాలు పని చేస్తూనే ఉంటాయి. మనం చనిపోయే వరకు గుండె కొట్టుకుంటూనే ఉంటుంది, రక్త ప్రసరణ జరుగుతూనే ఉంటుంది. మెదడు పనిచేస్తూనే ఉంటుంది. శరీర భాగాలన్నీ పనిచేస్తూనే వుంటాయి. వాటికి రెస్టు వుండదు. అవన్నీ నిరంతరం పని చేస్తుంటాయి కాబట్టే మనం హాయిగా నిద్రపోగలుగుతున్నాము. ఏ ఒక్క శరీర అవయవము సరిగ్గా పనిచేయక పోయినా మనకి నిద్రపట్టదు. దేవుడు మనకు ఆరోగ్యమిచ్చి, మనల్ని హాయిగా నిద్రపోయేలా చేస్తున్నాడు. ఈ విషయం ఎంతమంది అర్థం చేసుకోగలుగుతున్నారు. ఒకవేళ నిజంగా ఎవరైనా ఈ విషయాలన్నీ ఆలోచించగలిగితే, దేవుని పట్ల కృతజ్ఞత కలిగి, విరిగి నలిగిన హృదయము కలిగి వుంటారు కదా! కానీ, ఎవరు ఆలోచిస్తారు ఇవన్నీ?

ఇంత ఖరీదైన ఈ శరీరాన్ని దేవుడు మనకెందుకు ఇచ్చాడు? వెలకట్టలేని ఆరోగ్యాన్ని మనకెందుకు ఇచ్చాడు దేవుడు? దాని వెనుక దేవునికి ఏదైనా ఉద్దేశం ఉందా? నిర్గమకాండము 4:11లో దేవుడు "మానవులకు నోరిచ్చినవాడు ఎవడు? మూగవానినేగాని, చెవిటివానినేగాని,

దృష్టిగలవానినైనేగాని, గ్రుడ్డివానినేగాని పుట్టించిన వాడెవడు? యెహోవానైన నేనే గదా" అని చెప్తున్నాడు. అంటే మనం ఎలాంటి అంగవైకల్యముతో పుట్టకుండా, పరిపూర్ణ ఆరోగ్యతో పుట్టటం అంటే దేవుని కృపే కదా! దేవుడు మనల్ని ఎంతగానో ప్రేమిస్తున్నాడనే కదా అర్థం. తన ఉచిత కృపతో మనల్ని ప్రేమించి మనకిచ్చిన ఈ శరీరంతో మనమేం చేస్తున్నాము? ఈ శరీరాన్ని కేవలం ధనము సంపాదించటానికే ఉపయోగిస్తున్నాము కదా! అందుకేనా అరోగ్యవంతమైన శరీరాన్ని మనకిచ్చింది. దేవుడు ఆయన పనికోసం, ఆయన కోసం జీవించటం కోసం కాకపోతే ఇంత విలువైన, ఆరోగ్యవంతమైన శరీరాన్ని మనకి ఎందుకివ్వాలి? ***"ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపా మహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయా సంకల్పము చొప్పున యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారు లనుగా స్వీకరించుటకై మనలను ముంగా తన కోసము నిర్ణయించుకొని మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచు కొనెను" (ఎఫెసీ. 1:4-6)***. జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచు కొనెను కాబట్టే తల్లి గర్భములో ప్రవేశపెట్టబడిన కొన్ని కోట్ల మందిని కాదని నిన్ను, నన్ను ఏర్పరచుకున్నాడు. కాబట్టి మన పుట్టుక జగత్తు పునాది వేయబడక మునుపే నిర్ణయించబడినది. అయితే దేవుడు తన పోలికె చొప్పున, తన స్వరూపము చొప్పున, తన స్వహస్తాలతో సృజించిన ఆదామును, హవ్వను సాతాను దూరం చేసినట్లే, ఈనాడు ఈ భూమ్మీది పుట్టిన ప్రతి ఒక్కరిని దేవునికి దూరం చెయ్యటమే సాతాను లక్ష్యం.

మన శరీరానికి దేవుడు ఎంతో విలువ యిచ్చి, ఆరోగ్య మిచ్చి కాచి కాపాడుతున్న దేవుడికి మనిషి ఎంత విలువ ఇస్తున్నాడు? కేవలం శరీరానికి రోగం వస్తే తప్ప దేవుడు తలుచుకొనే స్థితిలో లేదు మనిషి. అందుకనే మనిషికి ఎన్నో రోగాలు వస్తున్నాయి. మనిషి ప్రతి శరీర భాగానికి ఒక డాక్టరు ఉంటాడు. కళ్ళకి, ముక్కుకి, చెవికి, చర్మానికి, గుండెకి, మెదడుకి, ఊపిరితిత్తులకి, కిడ్నీలకి, ఎముకలకి, కాలేయానికి, నరాలకి, కండరాలకి, ఇలా ప్రతి అవయ వానికి ఒక డాక్టరు తయారవ్వడానికి కారణం మనమే కదా! ***"మీరు ఈ విధులను విని వాటిని అనుసరించి నడుచుకొనిన యెడల... యెహోవా నీ యొద్ద నుండి సర్వ రోగములను తొలగించి, నీవెరిగియున్న ఐగుప్తులోని కఠిన మైన క్షయవ్యాధులన్నిటిని నీకు దూరపరచి..."*** (ద్వితీ. 7:12-15). కాబట్టి దేవుడు మనల్ని పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా పుట్టించిన తర్వాత, ఈ భూమ్మీద ఉన్న రోగాలలో ఏది రావాలన్నా దేవుడు అనుమతించాల్సిందే. దేవుడు తన బిడ్డలుగా ఉండే వారికి దేవుడు ఒక కంచె వేస్తాడు. అప్పుడు సాతాను ఆ మనుష్యులను ఏమి చెయ్యలేదు. దేవుడు యోబుకి కంచె వేసినట్లే, తన బిడ్డలైన ప్రతి ఒక్కరికీ కంచె వేస్తాడు. అప్పుడు ఏ రోగము వారి దరికి చేరదు. **(సశేషం)**

## 2017 చందా వివరాలు

**సంవత్సర చందా రూ. 200/- లు పోషక చందా చందా రూ. 1500/- లు**


**జీవిత చందా రూ. 5000/- లు**

**ప్రేరేపణ చందా రూ. 200 లు పైన ఎంతైనా పంపవచ్చును**

పేపరు, ప్రింటింగ్ చార్జీలు, పోస్టల్ సర్వీస్ చార్జీలు పెరిగినందు వలన పత్రిక చందాను కూడా పెంచడమైనది. పాఠకులు సహృదయముతో అర్థము చేసుకొని సహకరించవలసినదిగా ప్రభువు నామమున కోరుచున్నాము. **-ఎడిటర్**

## ఈ నెల ప్రశ్న - జూన్-2017

**మోషే ఏ దేశములో మృతినొందెను?**
(ద్వితీయోపదేశకాండము)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ. 125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**మే నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

1) కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లా
2) కె. లక్ష్మిప్రియ, ఒంగోలు
3) ఆర్. ఇన్నయ్య, గుంతకల్, అనంతపురం జిల్లా
4) శ్రీమతి వి.శారాభాయి, భీమవరం,
5) కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
6) ప్రత్తి అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా
7) యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం, ప్రకాశంజిల్లా
8) టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
9) వై.కె. సత్యసారధి, హైదరాబాద్
10) శ్రీమతి జయమ్మ లాబాను, గుంతకల్లు
11) ఎన్. ప్రేమలత, తిలక్‌నగర్, వైయస్సార్ కడపజిల్లా

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :

**టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిలా**

**బైబిల్ క్విజ్ - 29 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **యం.విక్టోరియారాణి,** గోళ్ళవిడిపి, యర్రగొండపాలెం
3) **పి. అనిత,** ఇచ్ఛాపురం, శ్రీకాకుళంజిల్లా
4) **పి. చిన్నారావు,** విజయవాడ, కృష్ణా జిల్లా
5) **వై. కిషోర్,** నల్లకాలువ, ఆత్మకూరు (మం.), కర్నూలు జిల్లా
6) **కె. లక్ష్మిప్రియ,** ఒంగోలు, ప్రకాశం జిల్లా
7) **జి.రోజమ్మ,** ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా
8) **ఆర్. ఇన్నయ్య,** గుంతకల్, అనంతపురం జిల్లా
9) **పి. దేవదానం,** పెదదోర్నాల, ప్రకాశం జిలా
10) **కె. ఝాన్సి,** సత్యవోలు, రాచర్ల (మం), ప్రకాశం జిల్లా
11) **ఆర్. జయమ్మలాబాను,** గుంతకల్, అనంతపురంజిల్లా
12) **ఎన్. ప్రేమలత,** తిలక్‌నగర్, కడప, వైయస్సార్ కడపజిల్లా
13) **కె. ప్రేమారూత్,** నగరంపాలెం, గుంటూరు
14) **శ్రీమతి వై.కె.సత్యసారధి,** అమీర్‌పేట్, హైదరాబాద్
15) **టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
16) **శ్రీమతి వి. శారాభాయి,** భీమవరం, ప.గో.జిల్లా
17) **శ్రీమతి ఎన్. సరోజిని,** నెల్లూరు

లక్కిడిప్ ద్వారా **"నా దూత"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :

**పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశం జిల్లా**

## బైబిల్ క్విజ్ - 29 జవాబులు

**1.** ఎలీహు (యోబు.34:1,10) **2.** నిరర్థకమైన (35:13) **3.** తన మెరుపును (36:30) **4.** మరుగు స్థానములో నుండి (7:9) **5.** సుడిగాలిలో నుండి (38:1) **6.** సంతోషముచేత (39:13) **7.** నీటిగుఱ్ఱము (40:15,16) **8.** మకరము (41:1,34) **9.** 140 (42:16) **10.** పాపులు (కీర్తనలు:1:5) **11.** ఆలోచన (2:3) **12.** తన పరిశుద్ధ పర్వతము నుండి (3:4) **13.** తన భక్తులను (4:3) **14.** డాంబికులు (5:5) **15.** మరణమైన వారికి (6:5) **16.** న్యాయమునుబట్టి (7:11) **17.** కొంచెము (8:5) **18.** పాతాళమునకు (9:17) **19.** అన్యజనులు (10:16) **20.** నీతిమంతులను (11:5)



# అక్షరయజ్ఞం

**బైబిల్ క్విజ్ - 30**

కీర్తనలు 12 నుండి 31 వరకు



**శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్**

1. యెహోవా మాటలు ఎలాంటివి? (కీర్తనలు 12)
2. దేని విషయమై నా హృదయము హర్షించుచున్నదని దావీదు చెప్పుచున్నాడు? (13 అ)
3. దేవుడు లేడని ఎవరు తమ హృదయములో అనుకొందురు? (14 అ.)
4. నిరపరాధిని చెరుపుటకు ఏమి పుచ్చుకొనడు? (15 అ.)
5. యెహోవా కుడిచేతిలో నిత్యము ఏమి కలవు?(16 అ.)
6. వారి నోరు ఎలా మాటలాడును? (17 అ.)
7. మూర్ఖుల యెడల దేవుడు ఎలా ఉండును? (18 అ.)
8. యెహోవా నియమించిన ధర్మశాస్త్రము ఎలాంటిది? (19 అ.)
9. ఎక్కడ నుండి దేవుడు అతని కుత్తరమిచ్చును? (20 అ.)
10. భూమి మీద నుండకుండ వారి గర్భఫలమును దేవుడు ఏమి చేయును? (21 అ)
11. భోజనము చేసి తృప్తిపొందు వారు ఎవరు? (22 అ.)
12. చిరకాలము ఎక్కడ నివాసము చేయుదును అని దావీదు చెప్పుచున్నాడు? (23 అ.)
13. మహిమగల యీ రాజు ఎవడు? (24 అ.)
14. వారి బాధలలో నుండి విమోచింపుము అని దావీదు ఎవరిని గూర్చి ప్రార్థించెను? (25 అ.)
15. వారి కుడిచెయ్యి దేనితో నిండియున్నది? (26 అ.)
16. తన జీవితకాలమంతయు దావీదు ఎక్కడ నివసింపగోరు చున్నాడు? (27 అ.)
17. తన జనులకు యెహోవా ఏమైయున్నాడు? (28 అ.)
18. యెహోవా స్వరము దేనిని కదలించును (29 అ.)
19. ఆయన దయ ఎంత కాలము నిలుచును? (30 అ.)
20. యెహోవా ఎవరిని కాపాడును? (31 అ.)

**-: గమనిక :-**

మీ జవాబులను **SMS/Whatsapp** ద్వారా కూడా పంప వచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్‌క్విజ్ - 30"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఇద్దరికి**
**"నా కుటుంబము"**
**అను పుస్తకము (వెల రూ. 35/-) లక్కిడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

**సీరియల్ నంబరు**

మరియు మీ

**ఫోన్ (మొబైల్) నంబరు**

తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.

# చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 1,000 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూథియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (ఆగష్టు) | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (అక్టోబర్) | రూ. 300 |
| శ్రీమతి సువర్ణరత్నకుమారి, విజయవాడ | రూ. 300 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. 200 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |

# పాఠకుల పేజి

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించు చున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబం ధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియజేయ వచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్ధ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉప యోగించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడుతుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ.5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించ బడును. అయితే ఈ అవకాశం సంవ త్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడుతుంది. ప్రతి నెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.

| | |
|---|---|
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జద్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. 150 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 100 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. 100 |

నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము